మన నేషనలిస్ట్ వాయిస్
తెలుగు దిన పత్రిక
RNI : TGTEL/25/A4284
www.manananationalistvoice.com
epaper.manananationalistvoice.com

రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న నేషనలిస్ట్ వాయిస్ మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9666023180.8096660656 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

ప్రచురణ: తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి : 01 | సంచిక : 106 | 12 గురువారం,మార్చి 2026 | పేజీలు :12 | వెల: రూ. 3/-

హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్, కరీంనగర్, రంగారెడ్డి, ఆదిలాబాద్, మెదక్, నల్గొండ, మహబూబ్ నగర్, ఖమ్మం, విజయవాడ, గుంటూరు, అమరావతి, క్రిష్ణ, గోదావరి, కర్నూలు, చిత్తూరు, కడప, ప్రకాశం, శ్రీకాకుళం



- కాంగ్రెస్, కమ్యూనిస్టుల తీరుపై మండిపడ్డ ప్రధాని
- గల్ఫ్‌లో చిక్కున్న వారిని ఇండియాకు తీసుకుని వస్తున్నాం
- అక్కడి ప్రభుత్వాలు భారత్‌కు అండగా నిలిచాయి
- రాహుల్‌కు అభివృద్ది గురించి తెలియదు
- విమర్శించడమే రాహుల్‌కు తెలిసిన పని
- కేరళం పర్యటనలో మోడీ గాటు విమర్శలు

## పశ్చిమాసియా యుద్ధంపై
# రాజకీయాలా



02

# ఆస్కార్ వేడుకకు రంగం సిద్ధం

## 15న సాయంత్రం ప్రత్యక్ష ప్రసారం

**లాస్ ఏంజిల్స్,మార్చి11 నేషనలిస్ట్ వాయిస్**

ప్రపంచ సినీ ప్రియులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూసే అతి పెద్ద వేడుక 'ఆస్కార్స్ 2026' 98వ అకాడమీ అవార్డ్స్ కు సర్వం సిద్ధమైంది. 2025లో విడుదలైన ఉత్తమ చిత్రాలు, నటీనటులు, సాంకేతిక నిపుణులకు పురస్కారాలు అందించేందుకు లాస్ ఏంజెల్స్ లోని డాల్బీ థియేటర్ సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. అగ్రశ్రేణి హాలీవుడ్ తారలు, ప్రతిభావంతులైన దర్శకులు, నిర్మాతలు ఒకే వేదికపై సందడి చేయనున్నారు. ఈ ఏడాది ఆస్కార్ వేదికపై భారతీయ నటి ప్రియాంక చోప్రా కూడా ప్రెజెంటర్‌గా వ్యవహరించనున్నారు.

వివరాలు 2లో






02

# ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి

## కడియం, దానంలకు క్లీన్‌చిట్‌పై కెటిఆర్

# హర్మూజ్ జలసంధి వద్ద తీవ్ర ఉద్రిక్తతలు

ఇరాన్‌కు చెందిన 16 మైన్‌లేయర్స్,పలు నౌకలు ధ్వంసం

**టెహ్రాన్,మార్చి11**


**నేషనలిస్ట్ వాయిస్**

చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి సమీపంలో భీకర దాడులు జరిగాయి.

వివరాలు 2లో

## రిలయన్స్‌తో అమెరికా
# ప్రభుత్వం ఒప్పందం

- అమెరికాలో రిలయన్స్ ఆయిల్ రిఫైనరీ
- 300 బిలియన్ డాలర్లతో భారీ ప్రాజెక్ట్
- సోషల్ మీడియా ట్రూత్‌లో వెల్లడించిన ట్రంప్



**వాషింగ్టన్,మార్చి11 నేషనలిస్ట్ వాయిస్**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 300 బిలియన్ డాలర్ల చమురు శుద్ధి కర్మాగార ప్రాజెక్టును టెక్సాస్‌లో ప్రకటించారు. ఈ ప్రాజెక్టులో భారతదేశ రిలయన్స్ ఇండస్ట్రీ భాగస్వామి క ఆవడం విశేషం. ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో ఈ ప్రాజెక్టును అమెరికా చరిత్రలో అతిపెద్ద ఒప్పందం గా పేర్కొన్నారు. ఇది అమెరికన్ కార్మికులు, ఇంధన వృద్ధి, దక్షిణ టెక్సాస్ ప్రజలకు భారీ విజయం అని అభివర్ణించారు. ట్రంప్ ప్రకటన ప్రకారం.. ఈ ప్రాజెక్టు దేశీయ ఇంధన ఉత్పత్తిని బలోపేతం చేయడానికి, పారిశ్రామిక పెట్టుబడులను విస్తరించడానికి ఓ ముఖ్యమైన దశగా ఉంటుంది. బ్రౌన్స్‌విల్లే నౌకాశ్రయంలో ఉనికిలో ఉండే అమెరికా ఫస్ట్ రిఫైనింగ్ సంస్థ దీనిని అభివృద్ధి చేస్తుంది.

వివరాలు 2లో

# ఆ ఇద్దరూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలే




- కడియం, దానంలకు క్లీన్‌చిట్ వారు పార్టీ మారినట్లు ఆధారాల్లేవు
- తుది తీర్పు వెలువరించిన స్పీకర్ ప్రసాదరావు
- తీర్పును స్వాగతించిన దానం, కడియం
- నేడు సుప్రీంలో కేసు తుది విచారణ

02

## సంక్షేమం, అభివృద్దిని
# ప్రజల్లోకి తీసుకెళ్లండి

- క్షేత్రస్థాయిలో పర్యటిస్తేనే సమస్యల ఆకళింపు
- 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు
- ఉగాదికి 2.50 లక్షల లబ్దిదారులకు సామూహిక గృహప్రవేశాలు
- రానున్న కాలంలో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గించేలా చర్యలు
- సౌర వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంచాలి
- కలెక్టర్లకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం



02

మొదటిపేజీ తరువాయి

# పశ్చిమాసియా యుద్ధంపై రాజకీయాలా

తిరువనంతపురం,మార్చి11 నేషనలిస్ట్ వాయిస్

ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీతోపాటు ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు సంధించారు. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ బాధ్యతా రహితంగా మాట్లాడుతున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. దేశ యువతపై ఆయనకు అవగాహన లేదంటూ రాహుల్ తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ యువరాజుకి ఏమీ తెలీదంటూ ఆయనపై పరోక్ష విమర్శలు చేశారు. దేశ అభివృద్ధిని కాంగ్రెస్ యువరాజు చూడలేక పోతున్నారంటూ రాహుల్ తీరుపై మండిపడ్డారు. బుధవారం కేరళంలోని ఎర్నాకులంలో ప్రధాని మోదీ పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. యుద్ధం పేరుతో తనను కాంగ్రెస్ పార్టీ దూషిస్తోందని తెలిపారు. ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధంపై కాంగ్రెస్, వామపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని పేర్కొన్నారు. గల్ఫ్‌లో భారతీయులు చిక్కుకోవాలని కాంగ్రెస్ పార్టీ కోరుకుంటుందన్నారు. ఆయా దేశాల్లోని భారతీయులను కాపాడేందుకు కేంద్రం అన్ని ఏర్పాట్లు చేస్తుందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. ఇక ఈ పర్యటనలో పలు ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు చేశారు. అలాగే వివిధ పథకాలను ఆయన ప్రారంభించారు. ప్రస్తుత సంక్షోభ సమయంలో విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని ఇండియాకు తీసుకొస్తామని, ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని ప్రధాని మోదీ అన్నారు. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ రాజకీయం చేస్తోందని మోదీ విమర్శించారు. త్వరలో కేరళం అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మోదీ అక్కడి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కీలక ప్రసంగం చేశారు. విదేశాల్లో చిక్కుకున్న భారతీయుల్ని వదిలిపెట్టబోం. వారిని ఇండియాకు తీసుకొస్తాం. పశ్చిమాసియా సంక్షోభంలో మిగిలిపోయిన భారతీయులకు తగిన సాయం అందిస్తున్నాం. వాళ్ల క్షేమం, సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం. గల్ఫ్ కంట్రీస్‌లో ఉన్న భారతీయుల రక్షణ కోసం చర్యలు తీసుకుంటున్న అక్కడి ప్రభుత్వాలకు కృతజ్ఞతలు. మనవారి సేవలు గుర్తించి, తగిన సహాయం అందిస్తున్నాయి అక్కడి ప్రభుత్వాలు. ఆయా దేశాల్లోని భారతీయ రాయబార కార్యాలయాలు కూడా నిరంతరం పని చేస్తున్నాయి. ఒకవైపు ప్రపంచం సంక్షోభంలో ఉంటే కాంగ్రెస్ పార్టీ దీనిపై రాజకీయం చేస్తోంది. రెచ్చగొట్టేలా, బాధ్యతారాహిత్యమైన ప్రకటనలు చేస్తోంది. విదేశాల్లో ఉన్న భారతీయుల విషయంలో రాజకీయం చేయడం తగదన్నారు.

మొదటిపేజీ తరువాయి

## సంక్షేమం, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లండి

అమరావతి,మార్చి11 నేషనలిస్ట్ వాయిస్

సంక్షేమం, అభివృద్ధిపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని సీఎం చంద్రబాబు సూచించారు. ప్రభుత్వ పథకాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. తరచూ క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలు తెలుసుకోవాలన్నారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. కలెక్టర్లకు వివిధ అంశాలపై లక్ష్యాలను సీఎం నిర్దేశించారు. అధికారులు-ప్రజాప్రతినిధుల కార్యక్రమాలపై సీఎం కార్యాచరణ ప్రకటించారు. గడిచిన 20 నెలల్లో కీలకమైన పాలనా మార్పులు తీసుకొచ్చాం. ప్రభుత్వం తీసుకొచ్చే విధానాలు దీర్ఘకాలంలో ప్రభావం చూపిస్తాయి. 2047 స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా 10 సూత్రాల అమలు తీసుకొచ్చాం. నిర్దేశిత లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రభావవంతంగా అమలు చేయాలి. సూపర్ సిక్స్ సహా వివిధ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయాలి. ఎక్కడా చిన్న పొరపాట్లు జరగకుండా పారదర్శకంగా అమలు చేయాలన్నారు. ఉగాది కానుకగా 2.50 లక్షల లబ్ధిదారులకు సామూహిక గృహప్రవేశాలు చేయిస్తాం. గత పాలనలో ట్రూ అప్ పేరిట విద్యుత్ ఛార్జీల భారం వేస్తే.. మేం ట్రూడౌన్ చేశాం. రాబోయే రోజుల్లో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గిస్తాం అని తెలిపారు. మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ల కాన్ఫరెన్స్ పెట్టి ప్రభుత్వ విధానాలపై క్లారిటీ ఇస్తున్నామని తెలిపారు. వెల్ఫేర్, డెవలప్‌మెంట్, గుడ్ గవర్నెన్స్ బ్యాలెన్సింగ్ చాలా అవసరమని చెప్పారు. వర్చువల్, ఫిజికల్ వర్కింగ్ ఈరోజు రియాలిటీగా మారుతోందని సీఎం అన్నారు. 'పర్వాలేదు' అనే ఉదాసీనత కూడా చేయాల్సిన పనులపై ప్రభావం చూపుతాయని తెలిపారు. గతంలో విజన్ 2020 పెట్టినప్పుడు చాలామంది విమర్శించారని.. ఇప్పుడు అది ఫలితాన్ని ఇవ్వడంతో 2047వైపు అందరూ చూస్తున్నారని సీఎం అన్నారు.
ఈ కాన్ఫరెన్స్‌లో నిర్దిష్టమైన టార్గెట్‌లను ఫిక్స్ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

## స్పీకర్ తీర్పు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు

శాసన వ్యవస్థే ఫిరాయింపులను ప్రోత్సహించేలా స్పీకర్ తీర్పు ఇచ్చారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, కాంగ్రెస్ టికెట్‌పై ఎంపీగా పోటీ చేసినప్పటికీ అనర్హత వేటు వర్తించకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. కాంగ్రెస్ కండువా కప్పుకుని ప్రచారం చేసినా పార్టీ ఫిరాయించలేదని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. గాంధీభవన్‌లో సంసారం చేస్తూ.. కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తున్నా ఫిరాయింపులు వర్తించకపోవడం ప్రజాస్వామ్యానికే చేటు అని బండి సంజయ్ విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా కాంగ్రెస్ కండువాలు కప్పి ఆహ్వానించింది నిజం కాదా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి దీనిపై వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. శాసన వ్యవస్థపై ప్రజలకు పూర్తిగా నమ్మకం కోల్పోయేలా స్పీకర్ తీర్పు ఇచ్చారని బండి సంజయ్ అన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను కాంగ్రెస్ ఆఫీసులో బంధించాలని చూస్తున్నారని ఆరోపించారు. శాసనసభ స్పీకర్? స్వతంత్ర్యంగా వ్యవహరించాలే తప్ప డూప్లికేట్ గాంధీ కుటుంబానికి తాబేదారులా వ్యవహరించకూడదని సూచించారు. ప్రజాస్వామ్యవాదులారా నోరు విప్పండి అని పిలుపునిచ్చారు. పూర్తిగా గాడి తప్పిన శాసన వ్యవస్థను దారిలో పెట్టాల్సిన బాధ్యత ప్రజలదే అని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్‌ను బంగాళాఖాతంలో విసిరేస్తే తప్ప తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించలేమని బండి సంజయ్ స్పష్టం చేశారు. స్పీకర్ తీర్పుపై హైకోర్టుకు వెళ్తామని తెలిపారు. న్యాయ వ్యవస్థపై తమకు సంపూర్ణ నమ్మకం ఉందని తెలిపారు. బెంగాల్‌లో అనర్హత పిటిషన్ పై స్పీకర్ ఇదే తరహా తీర్పు ఇస్తే హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలతో కొట్టేసిందని గుర్తుచేశారు. తెలంగాణలోనూ ఫిరాయింపులపై చెంప చెళ్లుమనేలా న్యాయ వ్యవస్థ తీర్పు ఇస్తుందనే నమ్మకం ఉందని వ్యాఖ్యానించారు.

మొదటిపేజీ తరువాయి


## రిలయన్స్‌తో అమెరికా ప్రభుత్వం ఒప్పందం

ఈ మెగా ప్రాజెక్టులో భారతీయ దిగ్గజ సంస్థ 'రిలయన్స్' కీలక భాగస్వామిగా చేరడం అంతర్జాతీయ వాణిజ్య వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. సుమారు 300 బిలియన్ల డాలర్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ప్రాజెక్టు ద్వారా అమెరికా-భారత్ మధ్య ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం కానున్నాయి. ప్రపంచంలోనే అత్యంత పరిశుభ్రమైన మరియు అత్యాధునికమైన రిఫైరీగా దీనిని తీర్చిదిద్దనున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఈ డీల్ కుదుర్చుకున్నందుకు రిలయన్స్ యాజమాన్యానికి ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ భాగస్వామ్యం ఇరు దేశాలకు గెలుపు లాంటిదని అభివర్ణించారు. ఈ భారీ ప్రాజెక్టు కేవలం ఇంధన ఉత్పత్తికే పరిమితం కాకుండా, అమెరికా ఇంధన భద్రతను గణనీయంగా పెంచనుంది. దీని ద్వారా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించడమే కాకుండా, టెక్సాస్ ప్రాంత ఆర్థిక పురోగతికి ఇది కీలకం కానుంది.

# గాత్ర సంస్కృతిపై గీతం విద్యార్థులకు అవగాహన

నేషనలిస్ట్ వాయిస్ మార్చ్ 12 ... న్ చెరు న్యూస్

గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్), హైదరాబాదులోని కళలు, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో బుధవారం గాన సంస్కృతి (వాయిస్ కల్చర్)పై హైబ్రిడ్ విధానంలో కార్యశాల నిర్వహించారు.చెన్నైలోని కే.ఎం. మ్యూజిక్ కన్జర్వేటరీ (ఏ.ఆర్. రెహమాన్ ఫౌండేషన్)లోని హిందూస్థానీ మ్యూజిక్ ఫ్యాకల్టీ డాక్టర్ హంబుల్ షైన్ ఈ కార్యశాలలో ప్రధాన శిక్షకుడిగా పాల్గొన్నారు. దీనిని ఆయన ఆన్ లైన్ లో నిర్వహించి, స్వర శిక్షణ యొక్క శాస్త్రీయ, కళాత్మక అంశాలపై విలువైన అంతర్దృష్టులను విద్యార్థులకు అందించారు.ఒక గాయకుడు తమ గొంతును ఉపయోగించే వివిధ స్థాయిలు లేదా శ్రేణులు (రేంజెస్) గొంతు కదలికలు, నాణ్యతలో మార్పులను బట్టి మారతాయని హంబుల్ షైన్ చెప్పారు. ఛాతీ స్వరం (ఛెస్ట్ వాయిస్) తక్కువ స్థాయి స్వరాలు, మధ్యమ స్థాయి, హెచ్చు స్థాయి స్వరాలు (హెడ్ వాయిస్), సాధారణ స్వరాలు (ఫాల్సెట్టో), అత్యంత హెచ్చు స్వరస్థాయి లేదా ఈల వంటి ధ్వని (విజిల్ రిజిస్టర్)లతో సహా వివిధ స్వర స్థాయిల గురించి ఆయన వివరించారు. గాయకులు రాగాలను తగిన స్వర శ్రేణిలో ఎలా సమర్థవంతంగా పాడగలరో తెలుపుతూ, అదే సమయంలో స్వరంలో హెచ్చుతగ్గులు (మాడ్యులేషన్), స్వరాన్ని స్పష్టంగా లేదా దూరం వరకు వినిపించేలా (ప్రొజెక్షన్) చేసే నియంత్రణా పద్ధతులను కూడా ప్రదర్శించారు. ఈ కార్యశాలలో సందర్భాను సారం శైలి (రిజిస్టర్ బ్లెండ్), రెండు అచ్చులు కలిసి ఒకే శబ్దాన్ని పలికే విధానం (వోవల్ బ్లెండ్) వంటి స్వర మిశ్రమ పద్ధతులను కూడా వివరించారు. ఇవి గానంలో శబ్ద సమతుల్యత (టోనల్ బ్యాలెన్స్), సున్నితమైన పరివర్తనలను సాధించడానికి అవసరమన్నారు. సాంకేతిక అంశాలతో పాటు, గానం యొక్క మానసిక కోణాలను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. గాత్ర ప్రదర్శనలో మానసిక సంసిద్ధత, నిరీక్షణ, ఏకాగ్రత, భావోద్వేగ సంబంధం యొక్క ప్రాముఖ్యతలను విశదీకరించారు. ఈ కార్యశాల చివర్లో విద్యార్థులు తమ సందేహాలను అడిగి నివృత్తి చేసుకోవడానికి ప్రోత్సహించారు. ఆయన చేసిన ఆచరణాత్మక సూచనలు, ప్రభావవంతమైన స్వర స్థాయిల యొక్క సూక్ష్మ నైపుణ్యాలను అర్థం చేసుకోవడానికి విద్యార్థులకు సహాయపడింది. ఈ కార్యశాలను లలిత, ప్రదర్శన కళల విభాగ అధ్యాపకులు ఆనందు మురళి, దర్భా మృదురవళి నిర్వహించి, సమన్వయం చేశారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు వృత్తిపరమైన గాత్ర శిక్షణ పద్ధతులకు విలువైన అవగాహనను అందించడమే గాక, సంగీత ప్రదర్శనలో గాత్ర సంస్కృతిపై వారి అవగాహనను పెంచింది.






మొదటిపేజీ తరువాయి

## ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి కడియం, దానంలకు క్లీన్‌చిట్‌పై కెటిఆర్

హైదరాబాద్,మార్చి11 నేషనలిస్ట్ వాయిస్

పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరికి శాసనసభాపతి ప్రసాద్ కుమార్ క్లీన్ చిట్ ఇవ్వడం ప్రజాస్వామ్యంపై బహిరంగ దాడి అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజుగా అభివర్ణించారు. ఇది కేవలం ఒక తీర్పు కాదు.. అధికారంలో ఉన్నవారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థలను ఉపయోగించే ఉదాహరణ అని పేర్కొన్నారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయన్నారు. తెలంగాణ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని.. సరైన సమయంలో సమాధానం చెబుతారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ మీద ఎంపీగా పోటీ చేసిన వ్యక్తికే క్లీన్‌చిట్ ఇవ్వడం అంటే ప్రజల తీర్పును అవమానించడమేనని వ్యాఖ్యానించారు. పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో చీకటి రోజు అని కేటీఆర్ అభివర్ణించారు. ఇది కేవలం తీర్పు కాదు.. అధికారంలో ఉన్న వారికి అనుకూలంగా రాజ్యాంగ వ్యవస్థను ఉపయోగించే ఉదాహరణ అన్నారు. ప్రజల ఓట్లతో గెలిచిన పదవులను లాభాల కోసం మార్చుకుంటే.. స్పీకర్ దానికి ఆమోద ముద్ర వేస్తే.. ప్రజాస్వామ్య విలువలు ఎక్కడ నిలుస్తాయని ప్రశ్నించారు. ఇలాంటి నిర్ణయాలు ప్రజల విశ్వాసానికి దెబ్బ అని అన్నారు.

మొదటిపేజీ తరువాయి

## ఆ ఇద్దరూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలే

హైదరాబాద్,మార్చి11 నేషనలిస్ట్ వాయిస్

పార్టీ మారాన్ని పదిమంది ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసును స్పీకర్ మొత్తంగా కొట్టివేశారు. తాజాగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సంచలన తీర్పు ఇచ్చారు. ఈ ఇద్దరు ఎమ్మెల్యేలపై వేసిన అనర్హత పిటిషన్లను స్పీకర్ డిస్మిస్ చేశారు. వీరు పార్టీ మారినట్లు ఆధారాల్లేవని.. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా వారిద్దరూ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నట్లు స్పీకర్ ప్రకటించారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేలుగా గెలిచిన విషయం తెలిసిందే. ఆ తరువాత వారు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆరోపణలు వచ్చాయి. పార్టీ ఫిరాయింపుల చట్టానికి వ్యతిరేకంగా వీరు పని చేస్తున్నారని.. వీరి శాసనసభ సభ్యత్వంపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్, బీజేపీ నుంచి పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ పిటిషన్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం తుది తీర్పును ప్రకటించారు. తాజా విచారణలో తాము ఇప్పటికీ బీఆర్ఎస్‌లోనే ఉన్నామని, పార్టీ మారలేదని దానం నాగేందర్, కడియం శ్రీహరి స్పష్టం చేశారు. దానం, కడియం వాంగ్మూలాలను పరిగణనలోకి తీసుకున్న స్పీకర్.. వీరిద్దరినీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలుగానే గుర్తిస్తున్నట్లు ప్రకటించారు. అనర్హత వేటు పిటిషన్లను కొట్టేశారు. దీంతో ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరిలకు ఊరట లభించినట్లయ్యింది. ఇదిలాఉంటే.. గురువారం సుప్రీంకోర్టులో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అంశంపై విచారణ జరగనుంది. ఇప్పటికే పలుమార్లు విచారించిన అత్యున్నత న్యాయస్థానం.. కేసు మళ్లీ విచారణకు వచ్చేలోగా స్పీకర్ తన నిర్ణయం ప్రకటించాలని సూచించింది. ఈ మేరకు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం తీర్పు వెలువరించారు. ఇప్పటికే 8మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ క్లీన్ చిట్ ఇచ్చారు. ఇప్పుడు మరో ఇద్దరికి క్లీన్ చిట్ ఇవ్వండతో మొత్తం పదిమంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఈ పదిమంది కాంగ్రెస్‌లో చేరారు. అయితే టెక్నికల్‌గా ఇది రుజువు కాకపోవడంతో దీనిని స్పీకర్ తిరస్కరించారు. ఈ క్రమంలో నేటి సుప్రీం విచారణలో ఏం జరుగుతుందో అన్న ఉత్కంఠ నెలకొంది.

మొదటిపేజీ తరువాయి

## ఆస్కార్ వేడుకకు రంగం సిద్ధం

=జురాబర్ట్ డౌనీ జూనియర్, అన్నే హాత్‌వే, గ్వినేత్ పాల్ట్రో, పాల్ మెస్కల్ వంటి ప్రముఖ స్టార్స్‌తో కలసి ఆమె వేదికపై అవార్డులను ప్రదానం చేయనున్నారు.98వ అకాడమీ అవార్డ్స్ ఈనెల 15న ఆదివారం అమెరికా కాలమానం ప్రకారం సాయంత్రం 7 గంటలకు లాస్ ఏంజెల్స్‌లోని ప్రఖ్యాత డాల్బీ థియేటర్‌లో అట్టహాసంగా జరగనున్నాయి. కాల వ్యత్యాసం కారణంగా భారతదేశంలో ఈ వేడుకలను మార్చి 16 సోమవారం వేకువ ఝామున 4:30 గంటల నుంచి వీక్షించవచ్చు. తారల తళుకులతో రెడ్ కార్పెట్ ఈవెంట్ ప్రారంభమవుతుంది. ఆ తర్వాత అవార్డుల ప్రదానోత్సవం మొదలవుతుంది. ప్రముఖ హాస్యనటుడు, టెలివిజన్ వ్యాఖ్యాత కోనన్ ఓబ్రియన్ వరుసగా రెండో ఏడాది కూడా ఈ వేడుకలకు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. భారతీయ ప్రేక్షకులు ఆస్కార్స్ వేడుకలను డిజిటల్, టెలివిజన్ ప్లాట్‌ఫామ్‌లలో వీక్షించవచ్చు. స్టార్ మూవీస్‌లో ఉదయం 4:30 గంటల నుంచి ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. ఉదయం చూడలేని వారి కోసం అదే రోజు రాత్రి ఈ వేడుకను పునః ప్రసారం చేయనున్నారు. అలాగే జియో హాట్‌స్టార్ యాప్‌లోనూ ప్రత్యక్ష ప్రసారం అవుతుంది.

మొదటిపేజీ తరువాయి

## హర్మూజ్ జలసంధి వద్ద తీవ్ర ఉద్రిక్తతలు

ఈ జలసంధి సమీపంలో ఇరాన్ మోహరించిన మైన్‌లేయర్స్, నౌకలు లక్ష్యంగా అమెరికా దళాలు విరుచుకుపడ్డాయి. దీంతో అవి ధ్వంసమయ్యాయి. తాము జరిపిన దాడుల్లో ఇరాన్‌కు చెందిన 16 మైన్‌లేయర్స్‌తో పాటు పలు నౌకలు ధ్వంసం అయ్యాయని యూఎస్ సెంట్రల్ కమాండ్ పేర్కొంది. ఈ దాడికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్టు చేసింది. జలసంధిలో పేలుడు సృష్టించడానికి ఇరాన్ సన్నాహాలు చేస్తున్నట్లు అమెరికా నిఘా వర్గాలకు సమాచారం అందిందని ఆ దేశ మీడియా పేర్కొంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు గట్టి హెచ్చరికలు చేశారు. జలసంధి సమీపంలో ఇరాన్ ఎక్కడైనా మైన్స్‌ను అమర్చినట్లయితే.. వాటిని తక్షణమే తొలగించాలని ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. లేదంటే పర్యవసానాలు చాలా తీవ్రంగా.. మునుపెన్నడూ చూడని స్థాయిలో ఉంటాయని హెచ్చరించారు. ఇరాన్ స్వయంగా వాటిని తీసేస్తే.. అది మంచి పరిణామం అన్నారు. లేదంటే కరేబియన్ సముద్రంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణా నౌకలను ధ్వంసం చేసేందుకు ఉపయోగించిన క్షిపణులను వాడి జలసంధిలోని మైన్‌లేయర్స్ పడవలను లక్ష్యంగా చేసుకుంటామన్నారు. ట్రంప్ హెచ్చరికల తర్వాత ఇరాన్ మైన్‌లేయర్స్‌ను ధ్వంసం చేసినట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ప్రకటించింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతల వేళ చమురు రవాణాకు అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి సమీపంలో భీకర దాడులు జరిగాయి. ఈ జలసంధి సమీపంలో ఇరాన్ మోహరించిన మైన్‌లేయర్స్, నౌకలు లక్ష్యంగా అమెరికా దళాలు విరుచుకుపడడంతో అవి ధ్వంసమయ్యాయి. తాము చేపట్టిన దాడుల్లో ఇరాన్‌కు చెందిన 16 మైన్‌లేయర్స్‌తో పాటు పలు నౌకలు ధ్వంసం అయ్యాయని యూఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ఈ క్రమంలనే దాడికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్టు చేసింది.ఇరాన్‌తో నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో రష్యా చమురును కొనుగోలు చేసేందుకు భారత్‌కు ఇచ్చిన అనుమతి వల్ల పుతిన్ సర్కార్‌కు పెద్దగా ఆర్థిక ప్రయోజనం ఉండదని శ్వేతసౌధం ప్రకటించింది.

# పరీక్షలు అంటే భయం వద్దు

**పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభలో వక్త ల పిలుపు**

**కందుకూర్ గర్ల్స్ హై స్కూల్లో విద్యార్థుల ఆటపాటలతో అలరించిన కార్యక్రమం**

కందుకూరు మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ ఘనంగా జరిగిందిబుధవారం నాడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. కవిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని సీనియర్ ఉపాధ్యాయులు మంజులత మనిమాల లు సమన్వయం చేయగా ఉపాధ్యాయులు కవి పండితులు కే.గోపాల్ జి లక్ష్మీదేవి కాంచన పుష్ప చంద్రకళ తదితరులు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించగా ఈ సందర్భంగా ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు సాంప్రదాయ బద్ధంగా పూర్వకంగా 9వ తరగతి విద్యార్థులు లాంఛనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులను ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు కవిత మాట్లాడుతూ పరీక్షల అంటే భయం వద్దనే గత కొన్ని సంవత్సరాలుగా రాసినట్లుగానే పదవ తరగతి పరీక్షలను ఎలాంటి జంకు లేకుండా రాయాలని పిలుపునిచ్చారు.

అనంతరం కవి పండితులు సీనియర్ తెలుగు ఉపాధ్యాయులు కె గోపాల్ జి మాట్లాడుతూ కాలగమనంలో మార్పు తప్పనిసరి అని పాఠశాల నుంచి పై తరగతులకు వెళ్లడం ఆనందకరంగా ఉందని అయితే గత కొన్ని సంవత్సరాలుగా పాఠశాల విద్యార్థులుగా స్కూల్ ను వీడడం బాధాకరంగానే ఉంటుందని గమ్యాన్ని ముద్దాడె వరకు లక్ష్య సాధన కోసం కృషి చేయాల ని బాలికల విద్య దేశ భవిష్యత్తుకు ఎంతో ఉపయోగంగా మారిందని కందుకూర్ గర్ల్స్ హై స్కూల్ మండలంలో ఉన్నతంగా ఆదర్శప్రాయమైన మార్పుల సాధనతో నిలవాలని గోపాల్ పిలుపునిచ్చారు కందుకూరు గర్ల్స్ హై స్కూల్ పేరు ప్రతిష్టలు ఇనుమ డింప చేయాలని పదవ తరగతి పాఠశాల విద్య లో అత్యంత



కీలకమైందని కష్టపడి ఇష్టపడి చదవాలని సీనియర్ ఉపాధ్యాయులు మంజులతారెడ్డి మణిమాల లక్ష్మీదేవి కాంచన పుష్ప చంద్రకళ లు వేరువేరుగా తమ తమ సందేశంలో పిలుపునిచ్చారు. వీడ్కోలు పొందుతున్న పదవ తరగతి విద్యార్థులు పి వైష్ణవి టి సలోని అంకర్ల మీనా కొమ్మ గళ్ళ ఇందు. నార్ల కంటి తను శ్రీ కొమ్మగళ్ళ శ్రీవల్లి ఎం ప్రీతి అందుగుల అర్చన .ఢిల్లీశ్రీ వర్ష .ఢిల్లీ హరిని .ఢిల్లీ హర్షిని కాకి వాసిని. ఎం భార్గవి కోడిగంటి అనూష .కొమ్మ గళ్ళ కీర్తన .ఎడ్ల కృత్విక .. తెలకలపల్లి సలోని. పాతావత్ సంస్కృతి . బి నవ్య. రమ్య . బోదాస్ పల్లవి .లు మాట్లాడుతూ గురువుల ఉత్తమ బోధనలతో మంచి మార్కులను సాధిస్తామని వారు వివరించగా 9వ తరగతి విద్యార్థులుఎడ్ల నిహారిక . మల్లికా. కొమ్మ గళ్ళ వైష్ణవి అక్షిత పాత్లావత్ హారిక కావేరి హర్షిత శ్రీ చందన తదితరులు పాటలు మాటలతో కార్యక్రమాన్ని అలరించారు.

# బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా నక్క నరేందర్

**నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం మార్చి 11**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం జనంపల్లి గ్రామంలో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ సమావేశం నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీని ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ నూతన గ్రామ శాఖ పార్టీ కోసం హర్నిశలు కష్టపడాలని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దోపిడిని ప్రజలకు తెలియజేయాలని ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మోసం చేయడాని ప్రజలకు వివరించాలని 6 గ్యారంటీలు ప్రజలకు అమలు చేస్తామని చెప్పి 420 హామీలు ఇచ్చి ఏ ఒక్కటి నెరవేర్చకుండా మోసం చేయడాన్ని ప్రజలకు వివరించాలని తెలియజేయడం జరిగింది. అనంతరం గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది గ్రామ శాఖ అధ్యక్షునిగా నక్క నరేందర్ , ఉపాధ్యక్షులుగా బీరం రాజిరెడ్డి, గట్టు రాములు, ప్రధాన కార్యదర్శిగా సంగి ఐలయ్య, కార్యదర్శిగా ఎర్ర బోయిన సత్తయ్య,కోశాధికారిగా గట్టు శేఖర్, ఉపకోశాధికారిగా మల్లెబోయిన కృష్ణలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు, సర్పంచులు కంభంపాటి శ్రీనివాస్, గర్దాస్ విక్రమ్,మాజీ ఎంపీటీసీ వేమవరం సుధీర్ బాబు, జిల్లా నాయకులు కన్నెబోయిన బలరాం, మాజీ సర్పంచ్ కోళ్ల స్వామి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండ ఉపేందర్ రెడ్డి, నాయకులు కోళ్ల కిషన్, జనంపల్లి ఉపసర్పంచ్ చొప్పరి నరసింహ, వార్డు మెంబర్లు నక్క రాణి రాములు, నల్ల సైదులు, రైతు విభాగం అధ్యక్షులు చొప్పరి లింగయ్య, యువజన విభాగం అధ్యక్షులు సంగిశెట్టి శివాజీ ,సోషల్ మీడియా అధ్యక్షులుగా వంగాల నవీన్, నాయకులు సింగం రోశయ్య, సంగిశెట్టి నారాయణ, అనంతోజు అంజయ్య, వంగాల యాదయ్య, నోముల సైదులు, నక్క సత్తయ్య, కైరంకొండ గోవర్ధన్, నక్క మల్లయ్యశ్రీ, బైరు వెంకన్న, మెడబోయిన మహేష్, ఏషబోయిన బిక్షం,ఎర్రబోయిన గోపాల్, కొసని అంజయ్య, పండుగ ఐలయ్య, రేఖ సాయి, నక్క నవీన్, వంగాల సాయి, పండుగ వెంకన్న, పోషబోయిన నాగరాజు, పున్న శ్రీధర్, గట్టు ముత్తయ్య, యాదయ్య, కృష్ణ, తదితరులు పాల్గొనడం జరిగింది



# లక్ష్మీదేవి పల్లి లో పర్యవేక్షణ కమిటీ వేయడంలో భాగంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న

**లక్ష్మీదేవి పల్లి సర్పంచ్ తాటి అనిత సంజయ్ నగర్ సర్పంచ్ తాటి బాలకృష్ణ పాల్గొన్నారు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 11.**

లక్ష్మీదేవి పల్లి సంజయ్ నగర్ కు ఉమ్మడిగా ఉన్నటువంటి లక్ష్మీదేవి పల్లి అంగన్వాడి సెంటర్ 2 నందు అంగన్వాడి పర్యవేక్షణ కమిటీ వేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో లక్ష్మీదేవి పల్లి సర్పంచ్ తాటి అనిత సంజయ్ నగర్ సర్పంచ్ తాటి బాలకృష్ణ అంగనవాడి సూపర్వైజర్ రమాదేవి అంగన్వాడి టీచర్ దేవి మరియు రిటైర్డ్ ఉద్యోగి సరళ స్థానికులు తదితరులు పాల్గొన్నారు





# గ్రామ అభివృద్ధిలో ప్రజల పాత్ర కచ్చితంగా ఉండాలి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 11**

బుధవారం గ్రామ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న రోడ్ల వెంబడి ముండ్లపొదలను, తొలగించడం జరిగింది మరియు పైపులైను రిపేరు చూపించడం జరిగింది ఈ కార్యక్రమాలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పి అనురాధ, వార్డు మెంబర్స్ ఎమ్ మహేందర్, మరియు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు





# మ్యాగజైన్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 11.**

అశ్వరావుపేట మ్యాగజైన్‌ను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,సమాజంలోని వివిధ అంశాలను ప్రజలకు చేరవేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, సామాజిక అంశాలను ప్రజలకు చేరవేసే వేదికగా మ్యాగజైన్‌లు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ప్రజలకు ఉపయోగకరమైన సమాచారాన్ని అందిస్తూ సమాజ అభివృద్ధికి మీడియా తోడ్పడాలని ఆయన ఆకాంక్షించారు. "ది న్యూస్" మ్యాగజైన్ నిర్వాహకులను అభినందిస్తూ భవిష్యత్తులో మరింత మంచి కంటెంట్‌తో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మ్యాగజైన్ జిల్లా కరెస్పాండంట్ వాసు,స్థానిక ప్రజాప్రతినిధులు,పత్రిక ప్రతినిధులు, మీడియా టుడే మధు,మనం స్టాలిన్, నిజం సత్యనారాయణ,దిశా బాబి పాల్గొన్నారు.



# బయ్యారంలో పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

**- పదేళ్ల పాఠశాల ప్రయాణం.. -వెలకట్టలేని స్నేహాలు**

**- కన్నతండ్రిలా విద్యాబుద్ధులు నేర్పిన గురువులు**

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ మార్చి 11.**

బయ్యారం మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం అత్యంత భావోద్వేగాల మధ్య జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంఈవో దేవేంద్ర చారి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు.9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఈ వీడ్కోలు సమావేశం కేవలం వేడుకగానే కాకుండా ఆత్మీయ కలయికగా మారింది.పాఠశాల ప్రాంగణంలో గడిపిన ప్రతి క్షణం విద్యార్థుల కళ్లముందు కదలాడాయి.తమను తీర్చిదిద్దిన ఉపాధ్యాయుల పాదాలకు నమస్కరిస్తూ విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపుతున్నప్పుడు పలువురి కళ్లు చెమర్చాయి.విద్యార్థుల తరగతి గదిలో సందడి,ఆటస్థలంలో కేరింతలు,భోజనాలు పంచుకున్న రోజులను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు కౌగిలించుకుని వీడ్కోలు చెప్పుకున్నారు.రేపు పాఠశాల గంట మోగితే తాము ఇక్కడ ఉండమన్న ఆలోచన వారిని కలిచివేసింది. అయితే తమ సీనియర్ల భవిష్యత్ బంగారుమయంగా ఉండాలని 9వ తరగతి విద్యార్థులు ఆకాంక్షించి వారిని సాగనంపారు.వీడ్కోలు అంటే విడిపోవడం కాదు..కొత్త శిఖరాలను అధిరోహించేందుకు చేసే మరో ప్రయాణం అని ఉపాధ్యాయులు విద్యార్థులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ,రామేశ్వరరావు,వడ్డబోయిన శ్రీనివాస్,భూక్య రవీందర్, దస్తగిరి,బూర్ల సుధాకర్,కొలిపాక శ్రీనివాస్,లక్ష్మయ్య,హథీరామ్, కె.సునీత,శ్రీరామ్,నజీమా,విజయ, సైదాబీ పాల్గొన్నారు.



# చాతకొండ హై స్కూల్‌లో పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేసిన 6వ బెటాలియన్ పోలీస్ టీం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 11.**

లక్ష్మీదేవిపల్లి మండలం పరిధిలోని చాతకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ పంపిణీ చేశారు. 6వ బెటాలియన్ పోలీస్ టీం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మార్చి 14 నుంచి ప్రారంభమయ్యే పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులు శ్రద్ధగా చదివి శాతం వందకు వంద ఉత్తీర్ణులు కావాలని వక్తలు సూచించారు. పరీక్షలకు భయపడకుండా మనోధైర్యంతో రాయాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు, ఉపాధ్యాయులు పోలీస్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణయ్య, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# సంపాదకీయం

## జల్‌జీవన్‌తో శాశ్వత నీటి సమస్య పరిష్కారం అయ్యేనా ?

ఏటా వరదలు, నీటి కరువు సాధారణం అయ్యింది. వర్షాకాలంలో వరదలు ముంచెత్తితే..ఎండాకాలంలో మంచినీటి కటకటలు తప్పడం లేదు. ఈ సమస్య పరిష్కారానికి ప్రణాళికాబద్దమైన చర్యలు తీసుకోవడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ఈ సమస్యపై స్పష్టమైన అవగాహన కలగడం లేదు. మనకు ఎన్నో జీవనదులు, సహజసిద్ద వనరులు ఉన్నా, వాటిని వినియోగించడం ఎలా అన్న ఆలోచన చేయడం లేదు. ఎండాకాలం రాగానే తాత్కాలిక పథకాలతో మంచినీటి సమస్యను గట్టెక్కిస్తున్నారు. ఇకపోతే కేంద్రం జల్‌జీవన్ మిషన్ కింద లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నా..శాశ్వత పరిష్కారం చూపడం లేదు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంటికీ కొళాయి ద్వారా రక్షిత మంచినీరు అందించే జల్ జీవన్ మిషన్ పథకం అమలు కాలపరిమితిని కేంద్ర ప్రభుత్వం 2028 డిసెంబరు వరకు పొడిగించింది. 2019-2024 వరకే పరిమితమైన ఈ పథకం చాలా రాష్ట్రాల్లో పూర్తిస్థాయిలో అమలుకాని విషయాన్ని ప్రభుత్వం పరిగణనలో తీసుకుంది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన మంగళవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశం దీనిపై నిర్ణయం తీసుకుంది. ఈ పథకం మొత్తం కేటాయింపులను రూ.8.69 లక్షల కోట్లకు పెంచింది. ఇందులో కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన రూ.2.08 లక్షల కోట్ల నుంచి రూ.3.59 లక్షల కోట్లకు పెంచాలని నిర్ణయించింది. దీనివల్ల రాష్ట్రాలకు రూ.1.51 లక్షల కోట్ల అదనపు ప్రయోజనం కలగనుంది. పథకం అమలును పర్యవేక్షించేందుకు జాతీయస్థాయిలో సుజలం భారత్ పేరుతో ఒక డిజిటల్ ఫ్రేమ్‌వర్క్‌ను అమల్లోకి తేనుంది. దీనికింద ప్రతి పల్లెను ఒక సుజల గ్రామంగా గుర్తించి ప్రత్యేక గుర్తింపు సంఖ్య కేటాయిస్తారు. ఈ పథకం కింద చేపట్టిన పనులు పూర్తయినట్లు గ్రామపంచాయతీలు ధ్రువీకరించి, ప్రతి ఇంటికీ కొళాయి నీరు అందించేందుకు సిద్ధమైనట్లు ప్రకటించాల్సి ఉంటుంది. ఆ తర్వాతే పథకం నిర్వహణకు అవసరమైన యంత్రాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటుచేస్తాయి. పథకాన్ని ప్రజలు సొంతం చేసుకొని సామాజికంగా, ఉమ్మడిగా నిర్వహించేలా ప్రోత్సహించేందుకు ఏటా 'జల్ ఉత్సవ్' కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. అన్ని గ్రామాలనూ 'హర్‌ఘర్ జల్' గ్రామాలుగా తయారు చేస్తామని ప్రకటించారు. అయితే ఈ పథకానికి అవసరమైన నీటి వనరులను సమకూర్చడంలో మాత్రం రాష్ట్రాలు దృష్టి సారించడం లేదు. జల్‌జీవన్ పథకం అమల్లో ఉన్నా గ్రామాల్లో మంచినీటి సమస్యలు తీరడం లేదు. కారణం నీటి వనరులను వినియోగించక పోవడమే. వేసవి వస్తున్నదంటే మంచినీటికి కటకటలాడాల్సిన పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలని ప్రజలు ఆందోళన చెందడం సర్వసాధారణ మైపోతున్నది. పాలకుల అసమర్థత, కొందరు అధికారుల అవినీతి, అవగాహనారాహిత్యంతో పాటు ప్రకృతి సహాయనిరాకరణ కూడా తోడుకావడంతో అందుబాటులో ఉన్న కలుషిత నీటిని తాగి రోగాల బారిన పడుతున్నారు. ప్రజల్లో అవ గాహనలోపం కారణంగా భూగర్భజలాల సమస్య రాను రాను తీవ్ర రూపం దాల్చుతున్నది. మంచినీటి సమస్యను పరిష్కరించేందుకు ఇప్పటి నుంచే పటిష్టమైన ప్రణాళికతో యుద్ధప్రాతిపదికపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. వేసవి వచ్చిందంటే తెలుగు రాష్ట్రాల్లోని అనేక ప్రాంతాల్లో నగరాలు, పట్టణాల్లో మంచినీటి వ్యాపారం అదుపు లేకుండాపోతున్నది. ఇప్పుడు ఈ వ్యాపారం నగరాలకేకాక, మండల కేంద్రాలకు, గ్రామాలకు శివారు పల్లెలకు కూడా విస్తరించింది. ఎలాంటి అనుమతులు లేకుండానే ఇష్టానుసారంగా మంచినీటి పేరుతో కోట్లాది రూపాయల వ్యాపారం జరుగుతున్నాఅడిగేవారు, అడ్డగించేవారు లేకుండా పోతున్నారు. కలుషితనీరు అనేక వ్యాధులకు కారణాలవుతున్నాయి. పాలకులు మంచినీటి విషయంలో ప్రత్యేక చర్యలుతీసుకోవాల్సిన అవసరం ఉంది. భూగర్భజలాల మట్టాలు తగ్గిపోవడం మానవాళికి ఏ మాత్రం క్షేమంకాదు. ఇకపోతే లక్షలాది ఎకరాలకు సరి పోయే వేలాది టిఎంసిల నీరు వివిధ నదుల ద్వారా పొంగిపొర్లి యేటా సముద్రంపాలవుతున్నది. ఇప్పటికీ దేశంలోని ప్రజలందరికీ కనీస అవసరమైన గుక్కెడు స్వచ్ఛమైన నీరు అందించ లేని అధ్వాన్న పరిస్థితుల్లో ఉన్నాం.దేశవ్యాప్తంగా ఇప్పటివరకు లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు. పెడుతున్నా రు. కానీ వ్యయం చేస్తున్న నిధుల్లో ఏ మేరకు క్షేత్ర స్థాయి వరకు వెళ్లి ప్రజలకు ఉపయోగపడుతున్నాయనేదే ప్రశ్న. కరవుల్లోనే కాదు వర్షాలు సమృద్ధిగా కురిసిన సంవత్సరాల్లో అనేక ప్రాంతాల్లో మంచినీటి సమస్యతీవ్రంగా ఉంటుంది. ఈసారి వేసవిలో నీటికొరత తీవ్రంగా ఉండే అవకాశాలు న్నట్లు భూగర్భశాస్త్రజ్ఞులు అంచనా వేస్తున్నారు. బోరు బావుల వినియోగం దేశవ్యాప్తంగా విపరీతంగా పెరిగిపోతున్నది. విద్యుత్ డిమాండ్ తోపాటు నీటి వృధా కూడా పెరుగు తున్నదనే చెప్పొచ్చు. తగ్గిపోతున్న భూగర్భజలాల భర్తీకి అవసరం మేరకు ప్రయత్నాలు జరగకపోవడంతో దేశం లోని అనేక రాష్ట్రాల్లో నీటి మట్టాలు పడిపోతున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే భూగర్భ జలాలు పూర్తిగా అంతమయ్యే పరిస్థితులు ఏర్పడవచ్చునని శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నానాటికీ బోరుబావుల మీద ఆధారపడాల్సిన పరిస్థితి పెరిగిపోతే అనేక అనర్థాలకు దారితీస్తున్నది. భూగర్భ జలాల వినియోగం మూడింతలు పెరగడం వల్ల భూగర్భ జలమట్టాలు పడిపోతున్నాయి. దేశరాజధాని ఢిల్లీతోసహా పంజాబ్, రాజ స్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్లో ఇష్టానుసారంగా లక్షలాది కోట్ల లీటర్ల భూగర్భజలాలు తోడేస్తున్నారు. దేశంలో మూడోవంతు జిల్లాల్లో అనేక ప్రాంతాల్లో భూగర్భజలాలు తాగు యోగ్యమైనవి కావని గతంలోనే కేంద్రం అంగీకరించింది. రాబోయే వేసవిలో మంచినీటి కొరతను దృష్టిలో పెట్టుకుని ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాల్సి ఉంది.

# పార్టీ కోసం పనిచేసే వారందరికి పదవులు తప్పనిసరి!!

- వనపర్తి నియోజకవర్గానికి అదనంగా రెండు వ్యవసాయ మార్కెట్ యార్డులు!!

- ఐదు సింగిల్ విండోలు మంజూరు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం!?

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**

పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ పదవి బాధ్యతలో ఉంటారని ఎవరు ఎలాంటి నిరుత్సాహానికి గురి కాకూడదని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి జిల్లా అధ్యక్షులు శివసేనరెడ్డి , ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీల ఏర్పాటుతో భాగంగా బుధవారం రేవల్లి, ఏదుల గోపాల్పేట్ మండలాలలో నిర్వహించిన కమిటీ ఎన్నిక కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ అధికారుల్లోకి వచ్చాక పునపర్తి నియోజకవర్గానికి రెండు నూతన వ్యవసాయ మార్కెట్ యార్డులను మంజూరు చేసిందని, అదేవిధంగా 7 సింగిల్ విండో సంఘాలను సైతం మంజూరు చేసిందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారురానున్న రోజుల్లో గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ తో పాటు అధిష్టానం ప్రత్యేక దృష్టి సారించిందని ఈ సందర్భంగా నూతన మండల కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు కాంగ్రెస్ పార్టీ పదవుల్లో గ్రామ అధ్యక్షుడి పదవికి అధిక ప్రాముఖ్యత ఉంటుందని గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు బూత్ అధ్యక్షులను ఫలితం నూతనంగా నియమిస్తున్నట్లు వారు తెలిపారు కాంగ్రెస్ పార్టీ అండా నా ఉంటూ జెండా మోసిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ పార్టీ పదవులు తప్పకుండా దక్కుతాయని, కొందరికి పార్టీ పదవులు దక్కితే మరికొందరికి నామినేటెడ్ పదవులు మరికొందరికి సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి



ఉపసర్పంచ్ సింగిల్ విండో లాంటి వాటిలలో తప్పకుండా సముచిత స్థానం కల్పించనున్నట్లు వారు చెప్పారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ ఇండ్లు ఉచిత కరెంటు రేషన్ బియ్యం రేషన్ కార్డులు ఆర్టీసీలు ఉచిత ప్రయాణం మహిళల సంఘాల భాగస్వామ్యంతో ఆర్టిసి బస్సులు కొనుగోలు, వడ్డీ లేని రుణాలు లాంటి అనేక పథకాలు చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేందుకు మనం వెనకబడి పోతున్నామని అందుకు తావివ్వకుండా ప్రతిపక్షాల విమర్శలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టాలని వారు సూచించారు ఏదుల గ్రామంలో రిజర్వాయర్ నిర్మించారు తప్ప రిజర్వాయర్ నుంచి వనపర్తి నియోజకవర్గంలోని సాగుభూములకు చుక్క నీరు రాకపోవడం దురదృష్టకరమని వారన్నారు ఎమ్మెల్యే ఎన్నికల్లో , ఎంపీ ఎన్నికల్లో, సర్పంచ్ ఎన్నికల్లో, కౌన్సిలర్ల , ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరవేసిందని రానున్న రోజుల్లో సైతం ప్రతిపక్షాలు చేసే ప్రతి పనిని తిప్పికొడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామ గ్రామాన



బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని వారు సూచించారు నూతనంగా ఏర్పాటైన ఏధుల మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడి నియామకం కోసం ఆశావాకుల నుంచి వారు పేర్లను సేకరించారు త్వరలోనే మండల కమిటీ ని ప్రకటించనున్నట్లు వార్తలు తెలిపారు కార్యక్రమంలో వనపర్తి వైశాల్ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, టీపీసీసీ జర్నల్ సెక్రెటరీ నందిమల్ల యాదయ్య, ఓ బి సి జిల్లా అధ్యక్షుడు కోట్ల రవి, ఖిల్లా ఘణపురం మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, రేవల్లి మండల అధ్యక్షుడు పర్వతాలు, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, చీర్ల జనార్ధన్, న్యాయవాది తిరుపతయ్య, మాజీ జెడ్పిటిసి రాజేందర్ రెడ్డి, గోపాల్పేట మండల యూత్ అధ్యక్షులు యాదగిరి. సుఖేందర్ రెడ్డి, గోపాల్పేట మండల ఎన్ ఎస్ యు ఐ నాయకులు జానకి రాములు, ఆయా గ్రామాల్లో సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పేద విద్యార్థులకు జయన్న ఫౌండేషన్ ఆర్థిక భరోసా

**పదో తరగతి విద్యార్థులకు నగదు మరియు పరీక్షా సామాగ్రి పంపిణీ**

**వచ్చే ఏడాది నుంచి ఉచిత బ్యాగులు, శానిటరీ ప్యాడ్లు: ఫౌండేషన్ చైర్మన్ సరిత జైపాల్ రెడ్డి ప్రకటన**

**హుజూరాబాద్, మార్చి 11 నేషనలిస్ట్ వాయిస్**

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు అండగా నిలిచేందుకు హుజూరాబాద్ మండలం సింగాపూర్‌కు చెందిన జయన్న ఫౌండేషన్ మరో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పదో తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పరీక్షల సమయంలో రవాణా, అల్పాహార ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయంతో పాటు అవసరమైన పరీక్షా సామాగ్రిని బుధవారం హుజూరాబాద్‌లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పంపిణీ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సరిత జయపాల్ రెడ్డి మాట్లాడుతూ.. పరీక్షల పట్ల ఉన్న భయాన్ని పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపడమే తమ లక్ష్యమని తెలిపారు. ఇందుకోసం వరంగల్ నుండి మానసిక వైద్య నిపుణులను రప్పించి విద్యార్థులకు ప్రత్యేక కౌన్సిలింగ్ ఇప్పించారు. ఒత్తిడిని జయించి పరీక్షలను ఎలా ఎదుర్కోవాలో నిపుణులు విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు.

**ముఖ్య విశేషాలు:**


నగదు మరియు ఎగ్జామ్ కిట్లు: హుజూరాబాద్ మండలంలోని 13 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన సుమారు 300 మంది విద్యార్థులకు, పరీక్షల ఖర్చుల నిమిత్తం ఒక్కొక్కరికి 700 రూపాయల నగదును అందజేశారు. దీనితో పాటు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు మరియు హాల్ టికెట్ కవర్లతో కూడిన కిట్లను పంపిణీ చేశారు.. భవిష్యత్తు ప్రణాళికలు: వచ్చే విద్యా సంవత్సరం జూన్ నుండి ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి ఐడి కార్డులు, స్కూల్ బ్యాగులు, పుస్తకాలు అందజేయనున్నట్లు ప్రకటించారు. అలాగే విద్యార్థినులకు ఏడాదికి సరిపడా శానిటరీ ప్యాడ్లను ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు. ప్రోత్సాహకాలు: పదో తరగతి ఫలితాల్లో టాప్ 3లో నిలిచిన విద్యార్థులకు ప్రత్యేక నగదు పురస్కారాలు అందజేస్తామన్నారు.గతంలో 5000 మందికి కంటి పరీక్షలు, 1289 మందికి ఉచిత శస్త్రచికిత్సలు చేయించిన జయన్న ఫౌండేషన్, మార్చి 20 నుండి తిరిగి మెడికల్ క్యాంపులు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. సంపాదించే ప్రతి రూపాయిలో 50 శాతం పేద ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ 17వ వార్డు కౌన్సిలర్ కాలిక్ హుస్సేన్, పలు హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులు, వేల్పుల రత్నం, పలకల ఈశ్వర్ రెడ్డి మరియు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ఫౌండేషన్ సేవలను కొనియాడారు.



# ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం అందించిన పిఎస్ఆర్

**వెలగటూర్ మార్చి 11(నేషనలిస్ట్ వాయిస్)**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మరియు మాజీ ఎంపీపీ పోనుగోటి శ్రీనివాసరావు ను హైదరాబాదులో క్యాంప్ ఆఫీసులో కిషన్రావు పేట గ్రామస్తులు తమ గ్రామంలో ఉన్న పెద్దమ్మ గుడి ఆలయ ఆలయ నిర్మాణం మరియు విగ్రహ ప్రతిష్ట గురించి దేవాలయ అభివృద్ధి గురించి ముదిరాజ్ సంఘం నాయకులు అడగగా వెంటనే స్పందించి లక్ష రూపాయలు విరాళంగా అందించాడు. అదేవిధంగా ఈనెల 28న జరిగే విగ్రహ ప్రతిష్టకు రావాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోటిలింగాల ఆలయ కమిటీ చైర్మన్ పూదరి రమేష్, మాజీ ఎంపీటీసీ మాచర్ల రాజేందర్,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పిట్టల లచ్చన్న, పిట్టల వీరేశం, దుంపేట సత్యం, సామంతుల ప్రసాద్, పిట్టల ప్రసాద్, పిట్టల లక్ష్మణ్, పిట్టల రాజు ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.




# న్యాయవాదుల సంఘం ఎన్నికల్లో ముగిసిన నామినేషన్ల ప్రక్రియ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 11.**




కొత్తగూడెం (లీగల్) కొత్తగూడెం న్యాయవాదుల సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక కోసం ఈ నెల 26 నా జరగనున్న బార్ అసోసియేషన్ ఎన్నికల్లో నామినేషన్లల పర్వం నేటితో ముగిసింది. మొత్తం పది పోస్టులకు నాలుగు పోస్టులు మహిళలకు రీజర్వ్ కాగా ఆరు పోస్టులు జనరల్ క్యాయటగిరి లో ఉంటాయని, మొత్తం పది పోస్టులకు 52 నామినేషన్లు దాఖలు అయ్యయని ఎన్నికల ప్రధాన అధికారి పలివేల గణేష్ బాబు తెలిపారు. రేపు స్క్రూట్ని ఉంటుందని, అనంతరం నామినేషన్లు ఉపసంహరణ కు 16 మార్చి సాయంత్రం 5 గంటలకు వరకు గడువు ఉన్నట్లు గణేష్ బాబు తెలిపారు. ఉపసంహరణ అనంతరం పోటి చేయు అభ్యర్థుల ఫైనల్ లిస్ట్ విడుదల ఉంటుందని గణేష్ బాబు తెలిపారు. పోలింగ్ ఈ నెల 26 వ తేదీన ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4.30 వరకు ఉంటుందని ఎన్నికల ప్రధాన అధికారి పలివేల గణేష్ బాబు తెలిపారు. ఈ ఎన్నికలకు సహాయ ఎన్నికల అధికారులు గా అరికల కరుణాకర్, పిల్లి వేణువాసరావు భాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో ప్రస్తుత బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ ప్యానల్ కు కిరణ్ ప్రముదల్కర్ ప్యానల్ కు ప్రధాన పోటీ ఉండే ఆవకాశం ఉన్నదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ఎంఈఓ మహేష్: పిల్లలు పుస్తకాలను ఇష్టపడి చదవాలి





**పెద్దపల్లి జిల్లా, మార్చి 11 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

పాఠశాల పిల్లలు తమ పుస్తకాలను ఇష్టపడి చదవాలని, అలా చదివితేనే వారికి చదువు బాగా వస్తుందని శ్రీరాంపూర్ మండల విద్యాధికారి సిరిమల్ల మహేష్ తెలిపారు. బుధవారం ఆయన కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.ప్రార్థన సమయానికి ముందుగానే పాఠశాలకు చేరుకున్న ఆయన విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల చేత పాఠ్యపుస్తకాలను చదివించి వారి అభ్యాసాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య అయిదో తరగతి విద్యార్థులకు తెలుగు వ్యాకరణాన్ని బోధిస్తున్న తరగతిని ఎంఈఓ పరిశీలించారు. వ్యాకరణ అంశాలను పిల్లలకు చక్కగా బోధిస్తున్నందుకు ఆయనను అభినందించారు. ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పిల్లలకు నాణ్యమైన బోధన అందిస్తూ వారిని ఉత్తమంగా తీర్చిదిద్దుతున్నారని ఎంఈఓ ప్రశంసించారు. సకల సౌకర్యాలతో పాటు మంచి బోధన అందిస్తున్న ఈ పాఠశాలలోనే తమ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.అనంతరం ప్రీ-ప్రైమరీ తరగతిని సందర్శించి చిన్నారులతో మాట్లాడి పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. పిల్లల చేత పాఠ్యాంశాలను చదివించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, ఉపాధ్యాయినులు మంద శ్రీవాణి, ఎడ్ల స్రవంతి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సంచార జాతుల సమగ్ర సర్వే పుస్తకాన్ని ఆవిష్కరించిన మేయర్ కోలగని శ్రీనివాస్

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

సంచార జాతులు, సమగ్ర సర్వే, సంచార , అర్థసంచార , విముక్త జాతుల ఆర్థిక సామాజిక స్థితిగతుల అధ్యయనంపై రూపొందించిన పుస్తకాన్ని బుధవారం రోజున కరీంనగర్లో మేయర్ కోలగని శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మేయర్ కోలగని శ్రీనివాస్ మాట్లాడుతూ దేశంలోనే మొదటి సారి సంచార జాతుల పై తెలంగాణ లో సామాజిక సమరసతా వేదిక సమగ్ర సర్వే నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా సామాజిక సమరత బాధ్యులు మాట్లాడుతూఅక్టోబర్ 26 నుండి డిసెంబర్ 31 వరకు తెలంగాణలోని 29 జిల్లాల్లో 33 తెగల వారిని సమరత కార్యకర్తలు కలిశారని, 1450 కుటుంబాల వద్దకు 70 మందికి పైగా సమరసతా కార్యకర్తలు వెళ్లి 7000 మందికి పైగా కుటుంబ సభ్యుల వివరాలను సేకరించారని తెలిపారు. ముఖ్యంగా ఈ సందర్భంగా ఆర్థిక,సామాజిక, సాంస్కృతిక అంశాలతో పాటు 25 కి పైగా విషయాలను ప్రశ్నావళిగా రూపొందించడం జరిగిందన్నారు. వాటి ఆధారంగా సేకరించిన సమాధానాలతో పారదర్శకమైన గణంకాలతో మ్యాప్ లు,గ్రాఫ్స్ తో , 136 పేజీలతో కలర్ బొమ్మలతో కూడిన ఒక పుస్తకం ప్రచురించటం జరిగిందని వివరించారు. దీని వల్ల అటు ప్రభుత్వానికి,ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం,విశ్వ విద్యాలయాల కులపతులు,ఆచార్యులకు, సివిల్స్ ప్రిపేర్ అయ్యే విద్యార్థులకు,ఇటు సేవా కార్యక్రమాలు చేసే స్వచ్ఛంద సేవా సంస్థలకు,సామాజిక కార్యకర్తలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రధానంగా స్వాతంత్ర్యం పొంది ఇన్నేళ్ళైనా సంచార జాతులు రాజ్యాంగ ఫలాలు అందక,బిక్కు బిక్కుమని బ్రతుకులు ఈడుస్తున్న దీన,దుఖితులు ఇంకా ఈ సమాజంలో వున్నారనే సత్యం అందరికీ బోధ పడుతుందన్నారు. పక్కా ఇళ్ళు,చదువు,వైద్యం, టాయిలెట్స్,విద్యుత్,ఉద్యోగాలు,మంచి నీళ్లు, ప్రభుత్వ పథకాలు,కుల సర్టిఫికెట్స్,ఆధార్ కార్డులు మొదలైనవి అందక జీవిస్తున్న ఈ వర్గాల వారి కోసం సమరసతా వేదిక అండగా నిలుస్తుందన్నారు. అటు పాలకులు ఇటు సభ్య సమాజం ఈ వర్గాల వారిని తోటి భారతీయులుగా భావించి,వారి అభ్యున్నతికి ఉపయోగపడే సూచనలు,సలహాలు అందించే విధంగా ఈ పుస్తకం తెలుగులో,ఇంగ్లీష్ భాషలలో ప్రచురించడం జరిగిందని తెలిపారు.ఇట్టి కార్యక్రమం లో సామజిక సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు తుమ్మల రమేష్ రెడ్డి,తెలంగాణ ప్రాంత కార్యదర్శి పుల్లూరి రామారావు,బోయిని పురుషోత్తం,కనికరం లక్ష్మణ్,ఉండేటిశ్రీకాంత్,దావు సంతోష్ కుమార్ సమరసత సభ్యులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు చిట్యాల ఎస్ఐ పి. సతీష్

**చిట్యాల మార్చి 11:**

మండల పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చిట్యాల సబ్ ఇన్ స్పెక్టర్ ఎస్సై పి. సతీష్ హెచ్చరించారు. బుధవారం మండలంలో నిర్వహించిన తనిఖీల్లో కల్వపల్లి నుండి భూపాలపల్లి వైపు వెళ్తున్న ఒక ఇసుక ట్రాక్టరును పోలీసులు ఆపి తనిఖీ చేశారు. సదరు ట్రాక్టరుకు ఎటువంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో, అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు గుర్తించి ట్రాక్టరును స్వాధీనం చేసుకుని. డ్రైవర్ గా వాడే అమిత్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసంగం లేదని స్పష్టం చేశారు. అక్రమ రవాణాకు పాల్పడే వాహనాలను సీజ్ చేయడంతో పాటు, యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రజలు ఎవరైనా అక్రమ ఇసుక రవాణా గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు.




## ఘనంగా వీడ్కోలు సంబరాలు

**దండేపల్లి మార్చ్-11(నేషనలిస్ట్ వాయిస్ )**

దండేపల్లి మండలం వెలగనూరు ఉన్నత పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థులకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు.. ఐదేళ్లు ఇదే పాఠశాలలో చదివిన విద్యార్థులు తాము ఐదేళ్ల అనుబంధాన్ని.. ఉపాధ్యాయులు విద్యార్థులతో ఉన్న బంధాన్ని గుర్తుతెచ్చుకొని భావోద్వేగానికి లోనయ్యారు.. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి మాట్లాడుతూ... కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి ప్రతి ఒక్కరూ భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో రాణించాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించడం సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి...




## పటాన్‌చెరులో వెల్లివిరిసిన సోదరభావం

### ఘనంగా ఆదిత్య రెడ్డి ఇఫ్తార్ విందు

**పాటన్ చెరు/ నేషనలిస్ట్ వాయిస్ :**

పటాన్‌చెరు పట్టణంలో మతసామరస్యం వెల్లివిరిసింది. కులమతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి ఉండాలనే ఉన్నత ఆశయంతో.... రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్య రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. స్థానిక ముస్లిం మైనారిటీ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ కార్యక్రమం గంగా, జమునా తెహజీబ్‌కు అద్దం పట్టింది. ఆయన మాట్లాడుతూ.... పవిత్ర రంజాన్ మాసం క్రమశిక్షణకు, త్యాగానికి మరియు భక్తికి నిదర్శనమని పేర్కొన్నారు. ముస్లిం సోదరులు నెల రోజుల పాటు కఠిన ఉపవాస దీక్షలు చేస్తూ, సమాజ శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేయడం అభినందనీయమన్నారు. ముస్లిం సోదరులు ఇచ్చే ఇఫ్తార్ విందు కేవలం ఒక భోజనం మాత్రమే కాదనీ, అది విభిన్న వర్గాల మధ్య సోదరభావాన్ని పెంపొందించే గొప్ప వేదిక అని ఆయన కొనియాడారు. ఇఫ్తార్ వేడుకలో ముస్లిం మత పెద్దలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు ముస్లిం సోదరులతో కలిసి ఆత్మీయంగా ముచ్చటించారు. సాయంత్రం నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు అందరూ కలిసి ఇఫ్తార్ విందును ఆరగించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మైనారిటీ సోదరులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






## రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి గారికి శుభాకాంక్షలు..

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ని అభినందించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.

**శంషాబాద్. మార్చ్ 11. నేషనలిస్ట్ వాయిస్.**



రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభినందించారు. బుధవారం ఆయన నివాస గృహంలో కలిసి ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా పూలమాలలతో సన్మానించి అభినందనలు తెలియజేశారు. రాజ్యసభసభ్యుడిగా ఆయన విజయవంతంగా సేవలు అందించి, రాజ్యసభలో తెలంగాణ గళం వినిపించి రాష్ట్ర సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లాలని కోరారు..

## పటాన్చెరు మార్కెట్ కమిటీ చైర్మన్ శివానందం

**పటాన్చెరు/ నేషనలిస్ట్ వాయిస్ :**

పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన శివానందం మర్యాదపూర్వకంగా జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ కలిశారు.పటాన్చెరు మండలం నందిగామ గ్రామ మాజీ సర్పంచ్ అయిన శివానందం, నూతనంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పటాన్చెరు నియోజకవర్గ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ కలిసి మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కూడా కలిసి, తనపై నమ్మకం ఉంచి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నందిగామ సర్పంచ్ విక్రమ్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాదాసు రాజశేఖర్, మార్కెట్ కమిటీ సభ్యులు కూడా పాల్గొని మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.



## మీరజంపేట జెడ్పీహెచ్‌ఎస్‌లో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు

**పెద్దపల్లి జిల్లా, మార్చి 11 (నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి):**

మీరజంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పోశాల శైలజసదానందం గౌడ్‌ను పాఠశాల ఉపాధ్యాయులు శాలువా కప్పి సన్మానించారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉయ్యాల రాజసాబ్, పుల్లూరి అన్వితసాగర్, ఉల్లి రాజమణిరమేష్, గొర్రె సుమలతఉదయ్ కుమార్, గోపు హేమలతకొమురయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చల్ల మానసస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాదవి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, కేక్కర్లా తిరుపతి, ఉయ్యాల శ్రీధర్, బొడ్డుపెల్లి మల్లేష్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.






# తొండుపల్లిలో స్వచ్ఛంద సంస్థ సౌజన్యంతో నాలుగు అదనపు తరగతి గదులు ప్రారంభించిన లావణ్య శ్రీనివాస్ గౌడ్

**శంషాబాద్. మార్చ్ 11. నేషనలిస్ట్ వాయిస్.**

రౌండ్ టేబుల్ ఇండియా 118 గారి ఆధ్వర్యంలో తొండుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిమ ప్రొడక్షన్. గీత ప్రొడక్షన్. వాలెన్స్ మాలికుల్స్. లేడీస్ సర్కిల్ వారి సౌజన్యంతో నాలుగు అదనపు తరగతులు నిర్మించారు. వీటిని స్థానిక మాజీ కౌన్సిలర్లు లావణ్య శ్రీనివాస్ గౌడ్. ప్రవీణ్ గౌడ్ బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఇందులో రౌండ్ టేబుల్ ఇండియా 118 వివిధ ఫౌండేషన్ అధ్యక్షులు ప్రతినిధులు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మధుకర్. ఉపాధ్యాయుల బృందశీ ముఖ్య అతిథులుగ మాజీ కౌన్సిలర్ పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్. పెదిరిపాటి ప్రవీణ్ గౌడ్ విద్యార్థిని విద్యార్థులు అదనపు తరగతి గదుల నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు . రౌండ్ టేబుల్ ఇండియా చైర్ పర్సన్ ఉమాంగ్ దాగా హర్ కీర్ కాంత్ ప్రింగ్ పాల్గొన్నారు. వారికి పారేపల్లి లావణ్య శ్రీనివాస్ గౌడ్ పెదిరిపాటి ప్రవీణ్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు .




# ప్రభుత్వం ఇచ్చిన గడువుకు ముందే వెలుగుమట్ల నిర్వాసితులకు విముక్తి

## వెలుగుమట్ల భూదాన్ పేదలకు న్యాయం చేసిన మంత్రులు భట్టి విక్రమార్క మల్లు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 11**



బుధవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒకప్రకటనలో వెలుగుమట్ల భూదాన్ నిర్వాసితుల గురించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తుమ్మల నాగేశ్వరరావు సహచర మంత్రి వర్యులతో కలిసి వెలుగుమట్ల నిర్వాసితులకు చట్ట భద్రత కల్పించారని అర్హులైన నిరుపేదలకు న్యాయం చేసిన నిజమైన ప్రజా ప్రభుత్వం అని , మాట ఇస్తే మడమ తిప్పని ప్రభుత్వం అని అన్నారు.దళారుల ఉచ్చులో చిక్కి గూడు కోల్పోయి చీకట్లో మగ్గుతున్న వెలుగుమట్ల బాధితుల సమస్యను మన జిల్లాకు చెందిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,తుమ్మల నాగేశ్వరరావులు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని అధికారులను అప్రమత్తంచేసి రాజకీయాలకు తావులేకుండా అత్యంత పారదర్శకమైన సర్వేను పూర్తి చేయించి 412 కుటుంబాలను నిజమైన నిరుపేదలగా గుర్తించి అందులో 311 కుటుంబాలకు ఇంటి స్థలం పట్టాతో పాటు ఇందిరమ్మ ఇంటి మంజూరి, ఇంటి స్థలం ఉన్న 101కుటుంబాల వారికి ఇందిరమ్మ ఇంటి మంజూరి పత్రాలు అందజేస్తారని అన్నారు తద్వారా 412 కుటుంబాలకు శాశ్వత గృహ యోగం కలగబోతున్నదని అన్నారు. అదే విధంగా పేదలకు అండగా జిల్లా మంత్రులు పేదల రక్తం తాగే దళారి వ్యవస్థపై ఉక్కుపాదం మోపి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా,లంచాలకు తావులేకుండా నేరుగా మంత్రులే బాధితుల చేతికి పట్టాలు ఇవ్వడం జిల్లా చరిత్రలో మైలురాయిగా నిలుస్తుందని,ఇచ్చిన గడువుకు ముందే బాధితులకు న్యాయం జరగడంతో హర్షం వ్యక్తంచేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

# ఘనంగా ఇఫ్తార్ విందు హాజరైన ఎమ్మెల్సీ రహమత్ బేగ్

**శంషాబాద్. మార్చి 11. నేషనలిస్ట్ వాయిస్ .**

శంషాబాద్ పట్టణంలోని అహమద్ నగర్ లో ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. శంషాబాద్ మజిలీస్ ఇత్తేహాదుల్ ముస్లిమిన్ పార్టీ ( ఎంఐఎం ) అధ్యక్షుడు హసనుద్దిన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు ఎంఐఎం ఎమ్మెల్సీ రహమత్ బేగ్. మాజీ కార్పొరేటర్ ప్రమోద్ అగర్వాల్. మాజీ ఎంపీటీసీ సభ్యుడు నజీముద్దీన్. బాబా తదితరులు పాల్గొన్నారు. హాయ్ హైమద్ నగర్ చౌరస్తాలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందుకు మైనార్టీ సోదరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.





# ప్రత్యేక అంబులెన్స్ కొరకు బిజెపి నాయకులు నిరసన

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 11**

చింతకాని హాస్పిటల్ కు ప్రత్యేక అంబులెన్స్ సౌకర్యాన్ని కల్పించాలని, చింతకాని మండల బిజెపి అధ్యక్షుడు కొండా గోపి గవర్నమెంట్ ఆసుపత్రి ముందు ధర్నా చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కొండా గోపి మాట్లాడుతూ పలుమార్లు వినతి పత్రం అందజేసిన ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోలేదని, అందుకే ధర్నా చేసి నిరసన తెలియజేశామని అన్నారు. ప్రత్యేక అంబులెన్స్ సౌకర్యం లేక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సొంత నియోజకవర్గంలో చింతకాని మండల కేంద్రానికి ప్రత్యేక అంబులెన్స్ సౌకర్యాన్ని కనిపించలేకపోతున్నారని, ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని లేకుంటే కలెక్టర్ ఆఫీస్ ఎదుట ధర్నా చేస్తామని,పోలీస్ యంత్రాంగం బలవంతంగా నిరసన అడ్డుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండలం ప్రధాన కార్యదర్శి గోదా మంగయ్య ఇమ్మడి సత్యనారాయణ కోరిపల్లి శీను సిద్ధార్థ బక్క సత్యమూర్తి సత్తెనపల్లి గోపి ,గోపాల్ కృష్ణ వేముల ఎల్లయ్య, దొడ్డా రామకృష్ణ కార్యకర్తలు పాల్గొన్నారు.





# పెద్ద తూప్రా తండాలో డ్వాక్రా భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ముడవత్ బిక్యా నాయక్

**శంషాబాద్. మార్చ్ 11. నేషనలిస్ట్ వాయిస్.**

డ్వాక్రా మహిళల సంక్షేమానికి అన్ని చర్యలు చేపడతామని పెద్ద తూప్రా తండా సర్పంచ్ ముడవత్ బిక్యా నాయక్ తెలిపారు. తండాలో నూతనంగా నిర్మిస్తున్న డ్వాక్రా భావన నిర్మాణ పనులలో భాగంగా బుధవారం స్లాబ్ నిర్మాణం చేపట్టారు. సర్పంచ్ బిక్క నాయక్ పూజ చేసి పనులను ప్రారంభించారు. నిర్మాణ పనులలో ఎక్కడ నాణ్యత లోపించకుండా ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలతో పటిష్టంగా నిర్మించాలని సూచించారు. పది కాలాలపాటు డ్వాక్రా మహిళలకు ఉపయోగపడే విధంగా ఈ భవనాన్ని తీర్చిదిద్దుతామని ఆయన వివరించారు. డ్వాక్రా సమావేశాలు నిర్వహించుకుని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆశిస్తూ నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సమత. ఉప సర్పంచ్ పాండు నాయక్. పంచాయతీ సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా వీడ్కోలు సమావేశం

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మార్చి 11**

నల్గొండ జిల్లా చండూరు మండలం బోడంగపర్తి జడ్.పి.హెచ్.ఎస్ ఎంజీఎం పాఠశాలలో బుధవారం 10వ తరగతి విద్యార్థుకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క వీడ్కోలు సమావేశాన్ని పాఠశాలలో చదువుతున్న 9వ తరగతి విద్యార్థులు ఆనవాయితీగా వారికి ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమానికి పాఠశాల హెడ్మాస్టర్, మండల విద్యాధికారి వి. సుధాకర్ రెడ్డి అధ్యక్షతన పాఠశాల బృందం అలాగే పాఠశాల ట్రస్ట్ డైరెక్టర్ మంచికంటి వెంకటరమణ పాల్గొని విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలు రాయడానికి మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తూ,భవిష్యత్తు సంకల్పాన్ని వివరిస్తూ, విద్యార్థులతో ఆటపాటలతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# గో సంరక్షణ కమిటీ సమావేశం

## 11వేల సంతకాలు సేకరణ కార్యక్రమం చేపట్టాలి

## ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జ్ గిత్తే సూర్యకాంత్

**దండేపల్లి మార్చ్-11(నేషనలిస్ట్ వాయిస్ )**

దండేపల్లి మండల కేంద్రం మంగళవారం రోజున గో సంరక్షణ సమితి మండల ప్రభాత్ బొమ్మేన మహేష్ అధ్యర్యంలో గో సంరక్షణ కొరకు పద్మశాలి భవనం లొ జరిగిన సమావేశం లొ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి గిత్తే సూర్య కాంత్ మాట్లాడుతూ గో సంరక్షణ కొరకు గో మాతను కాపాడుటకొరకు 9067777323 అనే నంబర్ కు మిస్డ్ కాల్ చేయండి అదే విధంగా ఏప్రిల్ 27నా మండల్ లెవల్లో తహసీల్దార్ లకు కు వినతి పత్రాలను అందజేస్తు మండలానికి 11 వేల సంతకాలను సేకరించాలని కోరారు ఈ కార్యక్రమం లొ ఎలుగురి వేణు కొండ నరేష్ వనపర్తి రాకేష్ ఒడ్నాల శంకర్ ఎలుగురి కావ్య నాగసముద్రం సర్పంచ్ సంధుర్కి సుగుణ జిల్లా ఉత్తమ ప్రకృతి వ్యవసాయ మహిళా రైతు బొమ్మేన లావణ్య అక్కల సురేష్ తదితరులు పాల్గొన్నారు



# కుంఫుకరేటా లో బంగారు పథకం సాధించిన గుడిరేవు విద్యార్థులు

**దండేపల్లి మార్చ్-11(నేషనలిస్ట్ వాయిస్ )**

డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో ధర్మపురిలో జరిగిన రాష్ట్రస్థాయి కుంగ్ ఫు కరాటే ఛాంపియన్షిప్ 2026 లో దండేపల్లి మండల గుడిరేవు విద్యార్థులు నాలుగవ తరగతి కి చెందిన చెన్నవేని రిషిత, మూడవ తరగతి చెందిన బొమ్మెన అద్వీక జూనియర్ విభాగం పోటీలలో ప్రతిభ చాటి బంగారు పథకాలు సాధించడంతో గ్రామస్తులు అభినందించారు.పాఠశాలలో పాఠశాల ఉపాధ్యాయ బృందం , అమ్మదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ క్రీడాకారులను ఘనంగా సన్మానించడం జరిగింది. దండేపల్లికి చెందిన కరటే మాస్టర్ సిద్ది చందు అతని శిష్యులు విద్యార్థులకు ఉచిత కోచింగ్ ఇస్తూ విద్యార్థులలో ఆత్మరక్షణలో ఆత్మస్థైర్యం నింపేలా తీర్చిదిద్దుతున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుచ్చన్న వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు





# సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా దీపక్ చౌదరి

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 11**

ఖమ్మం కార్పొరేషన్ 20 వ డివిజన్ పరిధిలో డివిజన్ అధ్యక్షుడు ఏలినాటి కోటి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం కార్పొరేషన్ డీసీసీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి పాల్గొని డివిజన్ మరియు బూత్ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం మన ముఖ్య ధ్యేయమని , కార్యకర్తలు నాయకుల మధ్య సమన్వయం తో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో 19 వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకన్న , 1 టౌన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఎండీ ఖాదర్ బాబా,గుత్తా వెంకటేశ్వరరావు ఇండియన్ నేషనల్ ట్రేడింగ్ యూనియన్ కార్పొరేషన్ నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు, ఓబీసీ సెల్ నగర అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోసూరి ప్రసాద్ , పులిపాటి ప్రసాద్ ,కొంగర మాధవరావు బన్సీలాల్,వెంకన్న, పీవీ ఆర్ నల్లమోతు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు







# వాటర్ ట్యాంకుల వద్ద చెత్తను మరియు ప్లాస్టిక్ నీ క్లిన్ చేయించిన సిద్ధిక్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 11**

పువ్వాడ నగర్ గ్రామం లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా బుధవారం వాటర్ ట్యాంక్ ల దెగ్గర ఉన్న చెత్త మరియు ప్లాస్టిక్ ను శుభ్రం చేసించడం జరిగింది ఈ కార్యక్రమం లో సర్పంచ్ షేక్ సిద్దిక్, కార్యదర్శి మహేష్, వడ్లకుంట శివ, షేక్ రఫి,సూరబోయిన వీరన్న పాల్గొన్నారు



# ఈనెల 14 నుంచి 10వ తరగతి పరీక్షలు

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 11, పినపాక ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా మార్చి 14 నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి, ఈ పరీక్షలు ఏప్రిల్ 16వ తేదీ వరకు కొనసాగనున్నాయి. విద్యార్థులు ముమ్మరంగా ప్రిపరేషన్ సాగిస్తున్నారు. మరోవైపు ఇప్పటికే విద్యార్థుల హాల్ టికెట్లు కూడా విడదలయ్యాయి. మీ సేవ కేంద్రాల ద్వారా కూడా డౌన్‌లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించారు. 8096958096 వాట్సాప్ నంబరు ద్వారా కూడా హాల్‌టికెట్లు పొందవచ్చు. విద్యార్థులు భయపడ కుండా ఆత్మవిశ్వాసంతో రాయాలని విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా విద్యార్థులకు సూచించా రు. ఈ సారి రాష్ట్ర వ్యాప్తం గా మొత్తంగా 5,28,239 మంది పరీక్షలకు హాజరవు తున్నారు. వీరిలో రెగ్యుల ర్ విద్యార్థులు 5,17,727 మంది ఉన్నారు. 5,329 ప్రభుత్వ పాఠశాలల నుంచి 2,07,573 మంది, 1,057 గురుకులాల నుంచి 60, 139 మంది, 5,288 ప్రైవే ట్, ఎయిడెడ్ పాఠశాలల నుంచి 2,50,015 మంది పరీక్షలు రాయనున్నారు. ఆయా తేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు సులువుగా చేరుకునేం దుకు హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్‌ను కూడా ముద్రించారు. మొబైల్ ఫోన్ ద్వారా దీనిని స్కాన్ చేస్తే రూట్ మ్యాప్ ఆటోమెటిక్‌గా ఓపెన్ అవుతుంది. పదో తరగతి పరీక్షలు జీవితంలో ఒకసారి మాత్రమే జరుగుతాయి. అందువల్ల విద్యార్థులు పాఠ్యాంశాలు చదివి వాటిని రాయడం ద్వారా ఎక్కువ కాలం గుర్తుంటాయి. అప్పుడు పరీక్షలో సమాధానాలు చక్కగా గుర్తుపెట్టుకుని రాయడానికి అవకాశం ఉంటుందని పాఠశాల విద్య డైరెక్టర్ డాక్టర్ నవీన్ నికోలస్ తెలిపారు. సీ సీ కెమెరాల ముందే పరీక్ష పేపర్ ఓపెన్ చేసేలా ఏర్పాట్లు చేశారు.



# సోయం తిరుపతమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించిన రేగా కాంతారావు

**( నేషనలిస్ట్ వాయిస్) మార్చి 11, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం, వెంకటాపురం గ్రామంలో బుధవారం మాజీ సర్పంచ్ మడకం సాదు వాళ్ల అమ్మమ్మ సోయం తిరుపతమ్మ(78) అనారోగ్యంతో మృతి చెందారని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి తిరుపతమ్మ పార్థివదేహానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో.... బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ, బొర్రా శీను, పర్షిక సూరిబాబు, మహేష్, లక్ష్మణ్,వర్ష శివ, పాయం కామరాజు, నరేంద్రబాబు, పవన్ కుమార్, భాను, దీపక్ తదితరులు పాల్గొన్నారు.





# రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం దోమలవాగు నుండి పంటపొలాలకు నీరు విడుదల చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు






**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 11, పినపాక ప్రతినిధి.**

రైతుల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు రైతులకు ఉపయోగపడేలా కీలక నిర్ణయం తీసుకున్నారు. బూర్గంపాడు మండలం నకిరిపేట పరిధిలోని దోమలవాగు నుండి దిగువనున్న పంటపొలాలకు నీరు విడుదల చేయించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు తలమానికమైన సీతారామ ప్రాజెక్ట్ ద్వారా బూర్గంపాడు మండలం నకిరిపేట పరిధిలోని దోమలవాగును అనుసంధానిస్తూ మినీ రిజర్వాయర్‌గా అభివృద్ధి చేసే దిశగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముందడుగు వేస్తున్నారు. ప్రస్తుతం దోమలవాగు పరిధిలో ఉన్న లక్ష్మీపురం, సంజీవరెడ్డిపాలెం, బూర్గంపాడు, మొరంపల్లి బంజర, నకిరిపేట, గోపాలపురం, పోలవరం, కొమ్ము నకిరిపేట, వేపలగడ్డ గ్రామాల పరిధిలోని సుమారు 700800 ఎకరాల వ్యవసాయ భూములకు సాగునీరు అందించడమే లక్ష్యంగా దోమలవాగు తూము ద్వారా దిగువకు నీటిని విడుదల చేశారు.ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక చొరవతో పంటపొలాలకు నీరు అందడంతో రైతుల కళ్ళలో ఆనందం కనిపించింది. రైతులకు అవసరమైన నీటి సౌకర్యం కల్పించేందుకు ఎప్పుడూ తాము కట్టుబడి ఉంటామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, స్థానిక రైతులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హోటల్స్,రెస్టారెంట్లలు నాణ్యతను పాటించాలి

## హోటల్స్ రెస్టారెంట్లలో తనిఖీలను ముమ్మరం చేస్తాం.

## మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం

**నేషనలిస్ట్ వాయిస్ చండూరు మండలం మార్చి 11**

"ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమములో భాగంగా మున్సిపల్ కమీషనర్ ఎల్. మల్లేశం ఆదేశానుసారం బుధవారం నల్గొండ జిల్లా చండూరు మున్సిపాలిటీ పరిధిలో గల హోటల్స్,రెస్టారెంట్లు,టిఫిన్ సెంటర్స్,బేకరి షాపులపై తనిఖీ నిర్వహించడం జరిగింది.ఇట్టి తనిఖీలో నాణ్యత పాటించకుండా సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్లతో షాపుల యాజమానులు వ్యాపారం నిర్వహించడం జరుగుతుంది.కావున తనిఖీలో నాణ్యత పాటించని,సింగల్ యూస్ ప్లాస్టిక్ కవర్ల ను వినియోగిస్తున్న హోటల్స్, రెస్టారెంట్లు,టిఫిన్ సెంటర్స్, బేకరిల షాపుల యాజమనుదారులకు 7,500 రూపాయలు జరిమానా విధించడం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ మల్లేశం మాట్లాడుతూ హోటల్స్,రెస్టారెంట్లలో నాణ్యతను పాటించాలని,ఏ రోజుకు ఆ రోజు వంటలు చేయాలని,ఫ్రిజ్జుల్లో నిలువ ఉంచిన చికెన్,మటన్, వండిన కూరలను వాడరాదని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ఇకనుండి మున్సిపాలిటీ లో ఉన్న అన్ని రెస్టారెంట్లు,హోటల్స్,టిఫిన్ సెంటర్లు,బేకరీలకు తనిఖీలు ముమ్మరం చేస్తామని తెలిపారు.ఇట్టి తనిఖీలో వార్డ్ అధికారులు జి. శ్రీరాములు, బి. సాయిరాం, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎమ్. అరవింద్ రెడ్డి, బిల్ కల్లెక్టర్స్ జి.మహేష్, జి. రమేష్,పి. మంజుల పాల్గొనడం జరిగింది.



# పొంగులేటి పర్యటనలు జయప్రదం చేయండి మేకల మల్లిబాబు యాదవ్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 11**

ఈనెల 13వ తేదీ శుక్రవారం నాడు కామేపల్లి మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం మరియు ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం కు తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ,రెవిన్యూ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరియు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య గారు విచ్చేయుచున్న సందర్భంగా పండితాపురం పశువుల సంత నుండి పొంగులేటి శ్రీనన్న వెంట మధ్యాహ్నం 1.00 గంటకు భారీ ర్యాలీ కార్యక్రమం జరుగుతుందని, కావున పొంగులేటి అభిమానులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని జయప్రదం చేయవలసిందిగా, కామేపల్లి మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యంగా ఖమ్మం జిల్లా కు ఎక్కువ ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసిన నేపథ్యంలో దాదాపు ఇప్పటికే 70% పైగా ఇండ్ల నిర్మాణం పూర్తయిందని, ఎక్కడ ఎలాంటి అవినీతికి తావులేకుండా పారదర్శకంగా బిల్లులు మంజూరు చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి, నిర్వహిస్తున్న మంత్రివర్యులు పొంగులేటి శ్రీనన్నకు, ఇల్లందు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యేకోరం కనకయ్యకు దక్కుతుందని మల్లి బాబు యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కొమనేపల్లి గ్రామ ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, వార్డు మెంబర్లు ధరావతలాలు నాయక్, ఎస్.కె రబ్బానీ పాషా మండల కాంగ్రెస్ నాయకులు గుగులోతు రవి, దేరంగుల తిరపయ్య మొగిలి శ్రీను, మేకల లక్ష్మీనారాయణ, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు




# వీధి వ్యాపారుల సమస్యలు పరిష్కరించండి

## ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పూర్తి చేయండి

## మేయర్ కోలగని శ్రీనివాస్ కు బిఎంఎస్ నేతల వినతి

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కరీంనగర్ నగరంలోని వీధి వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలని ,ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ బుధవారం రోజున భారతీయ మజ్దూర్ సంఘ్ నాయకులు నగర మేయర్ కోలగాని శ్రీనివాస్ ని కలసి వినతిపత్రం సమర్పించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలో వీధి వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారని, ప్రధాన రహదారులు, మున్సిపల్ కార్యాలయ పరిసర ప్రాంతాల్లో కూరగాయలు, చిరు సామాగ్రిని విక్రాయిస్తు జీవనోపాధిని పొందుతున్నామని తరచూ మున్సిపల్ సిబ్బంది,ట్రాఫిక్ పోలీసులు తమ సామాగ్రిని జప్తు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు కలెక్టర్ బంగ్లా ఎదురుగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేసి, వెంటనే అందుబాటులోకి తీసుకురావాలిని దీనివల్ల వ్యాపారులకు శాశ్వత వేదిక లభిస్తుందిని కోరారు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ సిబ్బంది వీధి వ్యాపారులను వేధిస్తున్నారని, సామాగ్రిని జప్తు చేస్తున్నారని వ్యాపారుల పట్ల కఠినంగా వ్యవహరించడం మానుకోవాలని కోరారు. మార్కెట్ అందుబాటులోకి వచ్చే వరకు వీధి వ్యాపారులు ప్రశాంతంగా వ్యాపారం చేసుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్ జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్, స్ట్రీట్ వెండార్స్ నాయకులు ఆకుల తిరుపతి, నక్క అరుణ్, రమణయ్య, శ్రీనివాస్, మంజూల తదితరులు పాల్గొన్నారు



# సులుగుపల్లిలో బీఆర్ఎస్ సర్పంచ్ సహా పలువురు కాంగ్రెస్‌లో చేరిక

## కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఆత్రం సుగుణక్క

**జన్నారం 11 మార్చి నేషనలిస్ట్ వాయిస్)**

బెజ్జూర్ మండలం సులుగుపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచ్, ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, ఎమ్మెల్సీ దండే విట్టల్ సమక్షంలో వారు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి సుగుణక్క పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా సులుగుపల్లి గ్రామ సర్పంచ్ సోయం చిన్నయ్య, ఉపసర్పంచ్ ఆలం గోవర్ధన్, వార్డు సభ్యులు సెడ్మకి నగేష్, హర్షద్,గేడాం నరేష్, మహిళా నాయకురాళ్లు సిడాం జ్యోతి, సోయం విజయనిర్మల, పలువురు ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను గుర్తించి వివిధ పార్టీలకు చెందిన నాయకులు పెద్దఎత్తున కాంగ్రెస్ వైపు వస్తున్నారని తెలిపారు. పార్టీలో చేరిన నాయకులు గ్రామ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ సిడాం గణపతి, రాష్ట్ర మాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్యాంరావ్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత - యడారి శివరామకృష్ణ టీ టైప్స్ సారపాక

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 11, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మసీదు రోడ్డు నందు గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న 67 మంది (తెలుగు మీడియం మరియు ఇంగ్లీష్ మీడియం) విద్యార్థిని విద్యార్థులకు బుధవారం నాడు పాఠశాలలో నిర్వహించే ఫేర్వెల్ డే సందర్భంగా బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్ మీడియా డెవలప్మెంట్ సొసైటీ (రిజిస్ట్రేషన్ నెంబర్ 259/2025) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, తెలంగాణ వాణి ప్రతినిధి, టీ టైప్స్ అధినేత యడారి శివరామకృష్ణ తన తండ్రి కీ'శే' యడారి సీతారాములు (సీతయ్య) జ్ఞాపకార్థంగా తన సొంత ఖర్చులతో సారపాక ప్రభుత్వ పాఠశాల నందు అదేవిధంగా సారపాక లోని కొందరు పేద విద్యార్థులకు కలిపి 40 కిట్ల పరీక్ష సామాగ్రిని (పరీక్ష పాడ్, రెండు పెన్నులు, స్కేలు, పెన్సిల్స్, ఎరేజర్, షార్ప్ నర్) లను విద్యార్థిని విద్యార్థులకు, శివరామకృష్ణ మిత్రులైనటువంటి గార్లపాటి సుధాకర్, బనాత రాజా మిత్రులతో అందజేశారు. ఈ సందర్భంగా యడారి శివరామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేయుటకు సహకరించిన పాఠశాల హెడ్మిస్ట్రేస్ దూద, సహచర అధ్యాపకుల బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ అదేవిధంగా పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎంతో శ్రద్ధతో, సమయానుకూలతతో, ఎటువంటి ఒత్తిళ్లు, ప్రేరణ కు గురి కాకుండా పరీక్షల పై ప్రత్యేక దృష్టిసారించి పరీక్ష ఫలితాలలో అత్యధిక మార్కులతో విజయం సాధించాలని తల్లిదండ్రుల, చదువు నేర్పిన గురువుల ఆశలు ఆశయాల ను తప్పకుండా నెరవేర్చాలని, అత్యధిక మార్కులతో విజయాలు సాధించి మీరు చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేశారు, అదేవిధంగా ప్రతి సేవ కార్యక్రమానికి ఎల్లప్పుడు మా వెన్నుండి ముందుకు నడిపిస్తున్న మా మిత్ర బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు సత్యనారాయణ ఇంచార్జ్ హెడమాస్టర్, కృష్ణవేణి , శ్రీదేవి, శైలజ, హేమ,నాగేశ్వరావు, వ్యాస్, రమణ, ఉమా మహేశ్వరావు. శ్రీనివాసు, గాంధీ,మల్లారావు, సత్య, శిలా,సీత, స్వరూప, బూర్గంపహాడ్ ప్రెస్ క్లబ్ మీడియా డెవలప్మెంట్ సొసైటీ సెక్రటరీ కేసు పాక రాజు, ఆర్ వెంకట్, ఎస్డి బాబాజీ, ముదిగొండ రాజేష్, మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు





# పేదల ఇళ్ల స్థలాలను లాక్కోవద్దు మాడుగులపల్లి తాసిల్దార్‌కు బొమ్మకల్లు గ్రామస్తుల విన్నపం

**మాడుగుల పల్లి మార్చి 11 నేషనలిస్ట్ వాయిస్**

తమకు ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలను కాపాడాలని కోరుతూ నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం బొమ్మకల్లు గ్రామస్తులు బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వం నిరుపేదలైన తమకు నివాసం కోసం పట్టాలు ఇచ్చిందని, ఇప్పుడు ఆ స్థలాలను వి.ఓ కార్యాలయం పేరుతో లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టాల కేటాయింపు బొమ్మకల్లు గ్రామానికి చెందిన రేణుక, వెంకన్న సహా మరో 20 మందికి గత ప్రభుత్వ హయాంలో ఇళ్ల పట్టాలు మంజూరయ్యాయి. ఆక్రమణ యత్నం నూతనంగా ఎన్నికైన సర్పంచి, ప్రభుత్వం కేటాయించిన ఈ నివాస స్థలాల్లో వి.ఓ ఆఫీస్ భవనాన్ని నిర్మించాలని చూస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. బాధితుల ఆవేదన మేమంతా రెక్కాడితే గానీ డొక్కాడని పేదలము. మాకు ఉన్న ఏకైక ఆధారం ఈ ఇళ్ల పట్టాలే. ఇప్పుడు మా స్థలాలను లాక్కుంటే మేము ఎక్కడికి వెళ్లాలి? అని బాధితులు ప్రశ్నించారు. న్యాయం చేయాలని తమకు కేటాయించిన భూమిని కాపాడి, అక్కడ వి.ఓ ఆఫీస్ నిర్మాణం చేపట్టకుండా ఆపాలని తాసిల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో రేణుక, సైదమ్మ, గంగ, మమత, రామ్ రెడ్డి, లచ్చమ్మ, సైదమ్మ, రమ్య, నరసమ్మ, నాగేశ్వరి, సరిత గ్రామస్తులు పాల్గొన్నారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.



# త్రివేణి విద్యార్థులకు సి.వి.రామన్ యంగ్ జీనియస్ అవార్డ్స్

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 11**

సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన సర్ సివి రామన్ యంగ్ జీనియస్ నేషనల్ ఒలంపియాడ్ టెస్ట్ లో స్థానిక త్రివేణి పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థిని విద్యార్థులకు ఈ యంగ్ జీనియస్ అవార్డును సొంతం చేసుకున్నారు. అందులో భాగంగా 10వ తరగతి విద్యార్థిని కే రిషిత జిల్లా ఫస్ట్ ర్యాంకును, 9వ తరగతికి చెందిన బి పూజ శ్రీ జిల్లా రెండో ర్యాంకును, 8వ తరగతి చెందిన ఎం నిహారిక జిల్లా సెకండ్ ర్యాంకును, ఏడవ తరగతి చెందిన ఎం కృష్ణ తేజ జిల్లా సెకండ్ ర్యాంకును, ఆరవ తరగతికి చెందిన యు .గౌతమ్ సిద్ధార్థ జిల్లా ఫస్ట్ ర్యాంక్ ను కైవసం చేసుకున్నారు. తన పాఠశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయి ర్యాంకులను కైవసం చేసుకోవడం ఎంతో గర్వంగా ఉందని పాఠశాల డైరెక్టర్ వీరేంద్ర చౌదరి తెలియజేశారు. ర్యాంకు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో జాతీయస్థాయి ర్యాంకులు కూడా సాధించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా, స్వప్న ,ఐఐటీ ఇంచార్జ్ నయీమ్, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ మరియు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు





# ఆశలకు అందని వేతనాలు సమ్మెకు మోగిన సైరాన్

**దండేపల్లి మార్చ్-11(నేషనలిస్ట్ వాయిస్ )**

గ్రామస్థాయిలో వైద్యసేవలు అందిస్తూ అన్నితమై ముందున్న ఆరోగ్యం వైద్య ఇబ్బంది ఆశ వర్కర్స్ కు గత మూడు నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉండటంతో ఇబ్బంది గా మారుతున్న తరుణంలో బిఆర్టీయు అనుబంధ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో 10తేదీ సమావేశం నిర్వహించి 11,నాడు గ్రామస్థాయి ఆశ లు తమ పరిధిలో ఉన్న వైద్యధికారులకు వినతిపత్రం అందించాలన్న పిలుపు మేరకు దండేపల్లి మండలంలోని ఆశలు బుధవారం తాళ్లపెట్ ఆరోగ్యవైద్య కేంద్రంలో డాక్టర్ దుర్గం క్రాంతికుమార్ కు వినతిపత్రం అందించారు అనంతరం యూనియన్ నాయకురాలు సుద్దల శ్రీలత మాట్లాడుతూ రెండు నెలలుగా వేతనం అందాక కుటుంబం పూటగడవడం కష్టంగా మారిందాన్నారు మా రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు నేటి నుండి ఆశలు అందరూ విధులకు దూరంగా ఉండాలని ఎటువంటి రిపోర్టులు కానీ చరవాణి ద్వారా కుడా సమాచారం చేయకుండా ఉంటామని ప్రభుత్వం వెంటనే మా ఆశల ఆవేదన అర్థం చేసుకొని వేతనాలు విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు,, అనంతరం డాక్టర్ క్రాంతికుమార్ ను వివరణ కోరగా,, ఆశల వేతనాలు రెండు మూడు రోజుల్లో వస్తాయని వచ్చేల తమ వంతు కృషి చేస్తామ కోరారు ఈకార్యక్రమంలో ఆశ కార్యకర్తలు యశోద సత్యజ్యోతి శారదా స్వరూప జయశిలా కవిత సునీత సుమలత సుగుణబాయి సుభద్ర నాగలక్ష్మి పంచాపుల మమత సుమ యశోద పుష్పలత సునీత సుజాత కళావతి సుజాత సుగుణ పోసవ్వ



# ఘనంగా పోచమ్మ బోనాలు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్

**సుల్తానాబాద్ మార్చి-11 నేషనలిస్ట్ వాయిస్**

సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ కేంద్రం లో మూడవ వార్డు కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ ఆధ్వర్యంలో మూడవ వార్డు పరిధిలో పోచమ్మ తల్లి బోనాలు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిలర్ కందునూరి సమత కుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఐక్యంగా ఇలాంటి సంప్రదాయ పండుగలు జరుపుకోవడం ఆనందాయకమని తెలిపారు. ప్రజలందరూ శాంతి, సౌభాగ్యం నెలకొనాలని పోచమ్మ తల్లిని ప్రార్థించానని,అలాగే భక్తులు పోచమ్మ తల్లి ఆలయాన్ని చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారని, మహిళలు సంప్రదాయ బోనాలు తీసుకువచ్చి పోచమ్మ తల్లికి సమర్పించడం జరిగిందన్నారు. అలాగే డప్పులు వాయిద్యాలు నడుమ బోనాల ఊరేగింపు ఘనంగా కొనసాగిందని తెలిపారు. బోనాల కార్యక్రమం ఎంత వైభవంగా భక్తి భావంతో జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు మహిళలు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







# మధురానగర్ లో విద్యుత్ వైర్ల చోరీతో మంచినీటికి కటకట

**నాలుగు రోజులుగా నీటి సరఫరా లేక అల్లాడుతున్న ప్రజలు.**

**నెలలో రెండు మూడు సార్లు చోరీకి గురవుతున్న కరెంట్ వైర్లు.**

**శంషాబాద్. మార్చు 11. నేషనలిస్ట్ వాయిస్ .**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ పరిధిలోని శంషాబాద్ మధుర నగర్ లో మంచినీటి సరఫరాకు సంబంధించిన విద్యుత్ వైర్లు తరచుగా చోరీకి గురవుతుండడం తో స్థానికులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మధురానగర్ కాలనీలో ఉన్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నుండి కాలనీవాసులకు మంచినీరు సరఫరా చేసే మోటార్లకు సంబంధించిన విద్యుత్ వైర్లు తరచుగా చోరీకి గురవుతున్నాయి. వాటర్ వర్క్స్ అధికారులు విద్యుత్ అధికారులు చొరవ తీసుకొని పోలీసులకు ఫిర్యాదులు చేయకపోవడంతో బస్తీ వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెలలో రెండుసార్లు విద్యుత్ వైర్లు చోరీకి గురవుతున్న సంఘటనలతో స్థానిక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు . ముఖ్యంగా వేసవి కాలం కావడంతో మంచినీటి సరఫరా లేక నాన్న ఇబ్బందులు పడుతున్నారు. విద్యుత్ వైర్లు చూరి అయిన ప్రతిసారి రెండు మూడు రోజులు నీటి సరఫరా నిలిచిపోతున్నది. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని వైర్లను దొంగలిస్తున్న వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# అన్ని దానాలకన్న అన్నదానం గొప్పది!!

**సుల్తానాబాద్ మార్చి-11 నేషనలిస్ట్ వాయిస్**

అన్ని దానాల కంటే అన్నదానం ఎంతో గొప్పదని సుల్తానాబాద్ మండల మాజీ జడ్పిటిసి, మాజీ ఎంపీపీ అయిల రమేష్ అన్నారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందిన కందుకూరి పద్మ ప్రకాశ్ రావు పెద్దన్న ల కుమారుడు కందుకూరి సాయినిఖిల్ అఖిల మూడవ వివాహ వార్షికోత్సవశీ పురస్కరించుకొని బుధవారం స్థానిక మానసిక వికలాంగుల కేంద్రంలోని వికలాంగులకు అన్నదానం పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జానీ మియా అనే వికలాంగుడికి వాకర్ ను పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన అయిల రమేష్ మాట్లాడుతూ, పుట్టినరోజులు వివాహ వార్షికోత్సవాల సందర్భంగా హంగులు, ఆర్భాటాలకు పోకుండా పేదలకు, మానసిక వికలాంగులకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవాభావాన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కందుకూరి ప్రకాష్ రావు పెద్దన్న, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, అమిరిశెట్టి తిరుపతి, కుమార్ కిషోర్, ఎల్ల రాజు, నోముల శ్రీనివాస్ రెడ్డి, పేగడ పరుశురాములు, పూసాల రామకృష్ణ, ఏర్రోజు వేణు, యువ సంకల్ప ఫౌండేషన్ అధ్యక్షుడు తుమ్మ రాజ్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు..



# గ్యాస్ ఏజెన్సీ ని తనిఖీ చేసిన ఆర్డీవో

**గంపలగూడెం, నేషనలిస్ట్ వాయిస్**

మండల కేంద్రమైన గంపలగూడెంలో శ్రీ దుర్గా గ్యాస్ ఏజెన్సీని బుధవారం నాడు తిరువూరు ఆర్డీవో పోసి బాబు మరియు గంపలగూడెం మండల తహసిల్దార్ వి రాజకుమారి తనిఖీ చేశారు. తనిఖీ లో భాగంగా గ్యాస్ ఏజెన్సీ లో ఉన్న గ్యాస్ బండలను, రికార్డ్స్ ను తనిఖీ చేసినట్లు తహసిల్దార్ రాజకుమారి తెలిపారు.



# పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ

## పదవ వార్డ్ మెంబర్ చెరుకుపల్లి శివరాణి రాజు

**మాడుగులపల్లి మార్చి 11 నేషనలిస్ట్ వాయిస్**

మాడుగులపల్లి మండలంలోని చెరువుపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గ్రామ పదవ వార్డు మెంబర్ చెరుకుపల్లి శివరాణి రాజు ఆధ్వర్యంలో పరీక్ష రాయబోతున్న 10 మంది విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు,పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి జీవితాన్ని మలుపు తిప్పే పరీక్ష అని శ్రద్ధగా చదువుకొని మంచిగా పరీక్షలు రాయాలని వత్తిడి లేకుండా చదువుకుని ఆహ్లాదకర వాతావరణంలో ఒత్తిడి లేకుండా జీవితంలో ఎదగాలని విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభుదాస్,ఉపాధ్యాయులు వేణుగోపాలస్వామి, సోమయ్య, వెంకటయ్య, వెంకటేశ్వర్లు,రాజయ్య,భిక్షం మమత,సలీం పాష,జానీ పాష,తదితరులు పాల్గొన్నారు.



# కవితక్క దీక్షకు తెలంగాణ ఆదివాసి జాగృతి మద్దతు

## పేదల ఇళ్లు కూల్చడమే కాంగ్రెస్ ప్రజాపాలనా?

## రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు ఆవేదన

**హుజూరాబాద్, మార్చి 11 నేషనలిస్ట్ వాయిస్**



భూదాన భూములలో నివసిస్తున్న నిరుపేద ప్రజల ఇళ్లను అన్యాయంగా కూల్చేయడాన్ని తెలంగాణ ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు తీవ్రంగా ఖండించారు. ఖమ్మం వెలుగుమట్లలో ఇళ్లు కోల్పోయిన పేదల కోసం ప్రజా స్వామ్యయుతంగా పోరాటం చేస్తున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్కను మరియు డాక్టర్ విశారదన్ మహారాజ్ ను పోలీసులు అరెస్టు చేయడాన్ని తమ సంఘం పూర్తిగా వ్యతిరేకిస్తుందని ఆయన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా లోకిని రాజు మాట్లాడుతూ.. పేదల పక్షాన నిలబడి పోరాడుతున్న కవితక్క నిబద్ధతకు నిదర్శనం ఆమె దీక్ష అని కొనియాడారు. అరెస్టులు చేసినా వెనక్కి తగ్గకుండా బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆపబోనని ఆమె ప్రకటించడం ఆమె అంకితభావాన్ని చాటుతోందన్నారు. ప్రభుత్వానికి ప్రధాన డిమాండ్లు:1. వెలుగుమట్లలో ఇళ్లు కూల్చేసి రోడ్డున పడ్డ బాధితులకు అదే చోట వెంటనే ఇంటి స్థలాలు కేటాయించాలి.2. బాధితులకు తక్షణమే ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ప్రభుత్వం న్యాయం చేయాలి.3. పేదల ఇళ్లు కూల్చి బడా రాజకీయ నాయకులకు భూములు కట్టబెట్టే ప్రయత్నాలను మానుకోవాలి.పేదల బ్రతుకులపై బుల్డోజర్లు పెడుతున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే తన వైఖరిని మార్చుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కవితక్క చేస్తున్న ఈ పోరాటం కేవలం ఒక వ్యక్తి కోసం కాదు, అది నిరుపేదల భవిష్యత్తు కోసం అని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకు కవితక్కకు తెలంగాణ ఆదివాసి జాగృతి పూర్తి అండగా ఉంటుందని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని లోకిని రాజు హెచ్చరించారు.

# పాండవుల గుట్టలో శ్రీ జగత్ మునీశ్వర ఆలయ నూతన కళ్యాణ మండపం ప్రారంభం

**పెద్దపల్లి నేషనలిస్ట్ వాయిస్ మార్చి 11:**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పాండవుల గుట్టపై ఉన్న శ్రీ జగత్ మునీశ్వర ఆలయంలో నూతన కళ్యాణ మండపం ప్రారంభోత్సవం బుధవారం ఉదయం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ బంగారి రమేష్ ప్రారంభించారు.ఉదయం 8 గంటలకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోలి సుధాకర్, మాజీ సర్పంచ్ మాదాసు సతీష్, మార్కెట్ డైరెక్టర్ ద్యాగేటి రామచంద్రం, ఆలయ పాలకవర్గ సభ్యులు, అర్చకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాన అర్చకులు గోవర్ధన్ శాస్త్రి మాట్లాడుతూ, ప్రశాంతమైన పాండవుల గుట్ట వాతావరణంలో పెళ్లిళ్లు మరియు ఇతర శుభకార్యాలు నిర్వహించడానికి ఈ కళ్యాణ మండపంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దాదాపు వెయ్యి మంది వరకు హాజరయ్యేలా విస్తృత ఏర్పాట్లు ఉన్నాయని పేర్కొన్నారు.సర్పంచ్ బంగారి రమేష్ మాట్లాడుతూ, ఈ కళ్యాణ మండపం తమ చేతుల మీదుగా ప్రారంభమవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజలు ఈ ఆహ్లాదకరమైన వాతావరణంలో వివిధ శుభకార్యాలు నిర్వహించుకోవాలని సూచించారు.ఆశ్రమ పీఠాధిపతులు శ్రీ బసవత్తుల రాజమౌళీశ్వర స్వాముల వారి నిర్వహణలో ఈ కళ్యాణ మండపం కొనసాగుతుందని, సామాన్య ప్రజలకు కూడా అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ అభివృద్ధికి తమ మద్దతు తెలిపారు.



# 14 న జరిగే అంజన్న ఆశీర్వాద యాత్ర సక్సెస్ చేయాలి

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

**కరీంనగర్ నేషనలిస్ట్ వాయిస్**

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ "అంజన్న ఆశీర్వాద యాత్ర" పేరిట ఈనెల 14న తలపెట్టిన "మహా పాదయాత్ర"ను బీజేపీ శ్రేణులు విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. కరీంనగర్ అసెంబ్లీ ముఖ్య నేతలు, కార్పొరే టర్ లతో బుధవారం రోజున కరీంనగర్ లోని ఎస్ బి ఎస్ ఫంక్షన్ హాల్ లో "అంజన్న ఆశీర్వాద యాత్ర" సన్నాహక సమావేశం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ కరీంనగర్ మేయర్ పదవిని బిజెపికి ఎప్పగిస్తే తన పార్లమెంటు పరిధిలో నూతనంగా ఎన్నికైన బీజేపీ ప్రజాప్రతినిధులతో కలిసి కొండగట్టు అంజన్న ఆలయానికి కాలినడకన వచ్చి మొక్కులు తీర్చుకుంటానని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ప్రకటించారన్నారు. అంజన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా బిజెపిని ఆశీర్వదించి మేయర్ పీఠాన్ని అప్పగించడంతో కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ మొక్కు చెల్లించుకోవడానికి సిద్ధమయ్యారని, ఆ మేరకే ఈనెల 14న అంజన్న ఆశీర్వాదయాత్ర పేరిట కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ యాత్రకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఉపసర్పంచులు సర్పంచులు మున్సిపల్ కౌన్సిలర్లు కార్పొరేటర్లు, మేయర్, డిప్యూటీ మేయర్ తో పాటు దాదాపు పదివేల మంది కార్యకర్తలతో కలిసి ఈ మహా పాదయాత్ర ను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేయబోతున్నారని తెలిపారు. ముఖ్యంగా 14వ తేదీనే 10వ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలుజరుగుతున్నందునపాదయాత్ర సందర్భంలో రోడ్డుపై ట్రాఫిక్ సమస్యలు తలెత్తేతకుండా , క్రమశిక్షణతో యాత్ర ముందుకు కొనసాగాలన్నారు.14న (శనివారం) ఉదయం 6 గంటలకే మహాశక్తి ఆలయానికి బిజెపి నాయకులు కార్యకర్తలు తరలిరావాలని సూచించారు. ముఖ్యంగా బూత్ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి నాయకులంతా తప్పకుండా అంజన్న ఆశీర్వాద యాత్రలో పాల్గొనాలన్నారు. 14న ఉదయం 7 గంటలకు కరీంనగర్ లోని మహాశక్తి ఆలయం నుండి ఈ మహా పాదయాత్ర ప్రారంభమవుతుందనీ , రేకుర్తి, కొత్తపల్లి, గంగాధర, పూడూరు, కొడిమ్యాల, మల్యాల మీదుగా కొండగట్టు అంజన్న ఆలయం వద్దకు చేరుకోవడం జరుగుతుంది అని, దాదాపు 40 కి.మీల మేరకు కాలి నడకన వెళ్లి కొండగట్టు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి కేంద్రమంత్రి బండి సంజయ్ మొక్కులు చెల్లించనున్నారని తెలిపారు. అనంతరం కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్ మాట్లాడారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ





సభ్యులు గుగ్గిలపు రమేష్, వాసాల రమేష్ , సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, ఓదెలు తో పాటు నగరపాలక సంస్థ కార్పొరేటర్లు, కరీంనగర్ జోన్ బాధ్యులు, వివిధ మోర్చాల బాధ్యులు , నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎండు మిర్చి దొంగలించిన గుర్తు తెలియని వ్యక్తులు

**చిట్యాల మార్చి 11 నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

చిట్యాల మండల కేంద్రం చెందిన ర్యాకం ఆదిరెడ్డి కి చెందిన మిర్చి కోసి ఎండబెట్టి కుప్ప పోసిన ఎండుమిర్చిని గుర్తు తెలియని దొంగలు సుమారు 5 క్వింటాళ్లు ఎత్తుకెళ్లారు మండలంలోని కైలాపూర్ శివారులో తనకున్న 1.10 గుంటల వ్యవసాయ భూమిలో మిర్చి పంట సాగు చేసినాడు. సాగు చేసిన మిర్చిని కోత కోసి కళ్ళ ల్లో ఆరబెట్టి కుప్పగా పోశాడు సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ఆరబెట్టిన మిర్చి కళ్ళంల్లో నుంచి ఐదు క్వింటాల మిర్చి గుర్తుతెలి యని వ్యక్తులు దొంగలించారు.దొంగాలించిన మిర్చి విలువ సుమారుగా లక్ష రూపా యలు నష్టం జరిగినట్టు బాధిత రైతు తెలిపారు .ఈ విష యమై బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు



# నకిలీ క్లినిక్ పై డ్రగ్స్ కంట్రోల్ అధికారుల దాడి!


**చిట్యాల మార్చి 11 నేషనలిస్ట్ వాయిస్ న్యూస్**

చిట్యా ల మండలం జడలపేట గ్రామంలో నకిలీ వైద్యుడు నడుపుతున్న క్లినిక్‌పై తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు దాడి చేశారు.ఈ దాడిలో యాంటీబయో టిక్స్, స్టెరాయిడ్స్ తో సహా సుమారు 50 రకాల మందులను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు ₹45,000 ఉంటుందని అధికారులు అంచనా వేశారు.అర్హత లేని వ్యక్తులు యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్ వంటి మందు లను విక్రయించడం ప్రజా ఆరోగ్యానికి తీవ్ర ముప్పు కలిగిస్తుందని అధికారులు హెచ్చరించారు. ఈ ఘటనపై అధికారులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు.




# ప్రముఖ వ్యాపారవేత్త, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జె.వి.యస్ చౌదరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 11.**



జిల్లాకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జే.వి.యస్ చౌదరి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జే.వి.యస్ చౌదరి సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుండి ప్రజలకు సహాయం చేస్తూ మంచి గుర్తింపు పొందారని పలువురు నాయకులు కొనియాడారు. ఆయన సేవాభావం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.జన్మదినాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేసి ఆనందోత్సాహాల మధ్య వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖ వైద్యులు, విద్యార్థులు, వ్యాపారవేత్తలు, ప్రముఖులు, అభిమానులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జే.వి.యస్ చౌదరికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మొత్తంగా పట్టణంలో ఉత్సాహభరిత వాతావరణంలో ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించడం విశేషంగా నిలిచింది.

# 28 సార్లు రక్తదానం చేసి.. ఎంతో మంది ప్రాణాలను కాపాడిన యువకుడు

## యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్న రామకృష్ణ

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 11, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం : రక్తదానం చేయడం కేవలం ఒక సహాయం కాదు.. అది ఒక ప్రాణాన్ని నిలబెట్టడం. మనుషుల జీవితాల్లో అత్యవసర పరిస్థితుల్లో ఒక రక్తపు చుక్క ఎంతో విలువైనదైపోతుంది. అటువంటి అపూర్వమైన సేవకు తమ జీవితాన్ని అంకితమిచ్చిన యువకుడు అశ్వాపురం మండల కేంద్రానికి చెందిన సామాజిక బాధ్యతతో గద్దల రామకృష్ణ వృత్తిరీత్యా సెక్యూరిటీ సూపర్వైజర్ &భారాస మండల యువజన అధ్యక్షుడు ఇప్పటి వరకు 28 సార్లకు పైగా రక్తదానం చేశారు. ఎవరికైనా ఎమర్జెన్సీ రక్తం అవసరమయితే వారు కాల్ చేస్తే చాలు వెంటనే హాస్పిటల్‌కు వెళ్లి రక్తం అందించడమే వీరి చర్య అయ్యింది. అనేకసార్లు అర్ధరాత్రి అయినా, వేరే పట్టణంలో ఉన్నా సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో వెళ్తుంటారు. రక్తదానం ఈ రామకృష్ణ జీవితంలో ఒక భాగంగా మారిపోయింది.ఇప్పటివరకు 28 సార్లు రక్తదానం చేసి స్ఫూర్తిగా నిలిచారు. డిగ్రీ చదువుతున్నప్పుడు మొదలుపెట్టి, ఇప్పటివరకు ఎంతోమంది ప్రాణాలను కాపాడారు.ఈ రోజు అ త్యవసర పరిస్థితుల్లో ఉన్న అనబత్తుల స్వప్న గొల్లగూడెం.గర్భ సంచి ఆపరేషన్.. కోసం ఆ + బ్లడ్ ఇవ్వడం జరిగింది. తనలాగే ఇతరులను కూడా రక్తదానానికి ప్రోత్సహిస్తూ, ఆన్‌లైన్ ద్వారా కూడా అవగాహన కల్పిస్తున్నారు రామకృష్ణ. శభాష్ రామకృష్ణ అంటూ అందరితో ప్రశంసలు అందుకుంటున్నాడు మన గద్దల రామకృష్ణ.



# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై ప్రజెంటేషన్ ఆకట్టుకోవాలి

సమగ్ర వివరాలతో సిద్ధంగా ఉండాలి..

10 ప్రధాన అంశాలపై

సర్పంచులు కార్పొరేటర్లు కౌన్సిలర్లకు అవగాహన కల్పించాలి..

గ్రామస్థాయి వరకు కార్యాచరణ ప్రణాళికను తీసుకెళ్లాలి..

సర్పంచులు వార్డు సభ్యుల విధులు బాధ్యతలను వివరించాలి..

గ్రామాల అభివృద్ధికి చేపట్టాల్సిన అంశాలపై ప్రజెంటేషన్ ఇవ్వాలి..

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

నేడు జరిగే సర్పంచులు వార్డు సభ్యులు కార్పొరేటర్లు కౌన్సిలర్ల

శిక్షణ తరగతులపై అధికారులతో సమీక్ష..

కార్యక్రమం విజయవంతం తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం..

**కరీంనగర్ బ్యూరో నేషనలిస్ట్ వాయిస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై సర్పంచులు, వార్డు సభ్యులు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లను ఆకట్టుకునే రీతిలో ప్రజెంటేషన్ ఇవ్వాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సమగ్రమైన వివరాలు స్లైడ్స్, వీడియోలతో సహా సిద్ధం చేయాలని సూచించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురువారం సర్పంచులు వార్డు సభ్యులు కార్పొరేటర్లు కౌన్సిలర్లకు నిర్వహించనున్న శిక్షణ తరగతుల విజయవంతానికి తీసుకోవాల్సిన అంశాలపై వివిధ శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఇందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు సర్పంచులు వార్డు సభ్యుల విధులు బాధ్యతలపై సంపూర్ణంగా అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల అభివృద్ధిలో తీసుకోవాల్సిన చర్యలు.. ఆదాయ వనరులను సమకూర్చుకోవడం.. వివిధ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాల ద్వారా అభివృద్ధి పనులు చేపట్టడం.. ఉపాధి పథకం వల్ల ప్రయోజనాలు వివిధ అంశాలపై వివరించాలన్నారు. ముఖ్యంగా ఆదాయ వనరుల పెంపు.. గామాల్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను తెలపాలని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతం చేయడంలో స్థానిక ప్రజాప్రతినిధుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 10 ప్రధాన అంశాలను అమలు చేయనుందని తెలిపారు. ఇందులో భాగంగా గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత ప్రభుత్వ కార్యాలయాల్లో ఫైళ్ళ పరిష్కరణ ఆరోగ్యము సురక్షితంగా చేరండి.. సంక్షేమము.. పిల్లల భద్రత రక్షణ మరియు డ్రగ్స్కునో.. రైతులు వ్యవసాయం విద్య యువత క్రీడలు మహిళలు పర్యావరణంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలన్నారు.పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి విద్యా వైద్యము సంక్షేమము వ్యవసాయము ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం.. మహిళా శిశు సంక్షేమ శాఖ బాధ్యతలు ఇతర శాఖల్లో వినూతన కార్యక్రమాలపై స్లైడ్స్ వీడియోలు సమగ్ర






సమాచారంతో శిక్షణ తరగతుల్లో అవగాహన పెంపొందించాలని ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లా ముందంజలో నిలిచేలా సర్పంచులు వార్డు సభ్యులు కార్పొరేటర్లు కౌన్సిలర్లకు అద్భుతమైన రీతిలో ప్రజెంటేషన్ ఇవ్వాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆయా శాఖల్లో సమగ్రంగా అన్ని వివరాలను సిద్ధం చేసి ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆయా అంశాల్లో సక్సెస్ స్టోరీలు ఆర్థిక అభివృద్ధి.. ఆదర్శంగా నిలిచే అంశాలను హైలెట్ చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆయా శాఖలకు సంబంధించిన వివరాలను జిల్లా అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే లక్ష్మి కిరణ్ డిపిఓ జగదీశ్వర్ డి ఆర్ డి ఓ శ్రీధర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి సంక్షేమ అధికారి ఎం సరస్వతి జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, డిటిఓ శ్రీకాంత్ చక్రవర్తి, డివై ఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ లో అలరించిన వీడ్కోలు వేడుక

- ప్రతిభ తోనే ప్రత్యేక గుర్తింపు

- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

**సుల్తానాబాద్ మార్చి-11 నేషనలిస్ట్ వాయిస్**

ఏ రంగంలోనైనా ప్రతిభతోనే ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు హలో పేరిట నిర్వహించిన వీడ్కోలు వేడుక అలరించింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి హాజరై, ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి పరీక్షలను అద్భుతంగా రాసి ఉత్తమమైన ఫలితాలను తీసుకురావాల్సిందిగా కోరారు. గత సంవత్సరం సాధించిన మార్కులను గుర్తుచేస్తూ ఈ సంవత్సరం కూడా ఆ మార్కులను అధిగమించి ఐదు వందల తొంభై పైగా సాధించి రాష్ట్రంలో అత్యుత్తమ ర్యాంక్ సాధించాలన్నారు. అదేవిధంగా విద్యార్థులు భవిష్యత్తులో మంచి క్రమశిక్షణతో అత్యుత్తమ విద్యను అభ్యసించి ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆశీర్వదించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృత కార్యక్రమాలు అల్లరించాయి. అనంతరం విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి పదవ తరగతి బోధించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను జ్ఞాపకలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..





# బయ్యారంలో నేడు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభీయాన్ శిబిరం

**బయ్యారం,నేషనలిస్ట్ వాయిస్ మార్చి 11.**



బయ్యారం మండల కేంద్రంలో పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాలులో నేడు సాయంత్రం 4 గంటలకు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ శిబిరం మండలంలో ప్రశిక్షణ కార్యక్రమం బీజేపీ కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ఏర్పాటు చెయ్యనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వల్లబు వెంకటేశ్వర్లు ముఖ్య అతిధిగా హాజరు అవుతున్నారు. కావున మండలంలోని బీజేపీ సీనియర్ కార్యకర్తలు,నాయకులు,పార్టీ సానుభూతిపరులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని తుమ్మల శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు.

# వనపర్తి జిల్లా ప్రభుత్వ పీజీ కాలేజ్!!

బాలుర ,బాలికల హాస్టల్స్ మంజూరు!!


డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు!!

**నేషనలిస్ట్ వాయిస్ వనపర్తి జిల్లా ప్రతినిధి**



వనపర్తి పట్టణం లో డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో పీజీ కాలేజ్ మంజూరు చేసి నిర్మించుకోవడం జరిగింది. అప్పటినుండి పీజీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు హాస్టల్ సౌకర్యం లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది. రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ప్రోగ్రాంలో భాగంగా పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు హాస్టల్స్ లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్న విషయం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి దృష్టికి తీసుకుపోవడం జరిగింది. ఇట్టి విషయానికి స్పందించిన చిన్నారెడ్డి వెంటనే పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీనివాస్ కి చరవాణిలో మాట్లాడి యూనివర్సిటీ గ్రాంట్స్ నుండి పీజీ బాలికల హాస్టల్ కు 200 విద్యార్థులకు 911,16 లక్షలు పీజీ బాలుర హాస్టల్ కు 150 విద్యార్థులకు 672,48 లక్షలు మంజూరు చేయించడం జరిగింది. హాస్టల్స్ విషయంపై స్పందించిన వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ శ్రీనివాస్ కి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పీజీ విద్యార్థుల చిరకాల కోరిక హాస్టల్స్ త్వరలోనే నిర్మాణం చేపట్టి వారి కోరిక నెరవేరుతుందని చిన్నారెడ్డి తెలిపారు.



38th EC Meeting, Date:- 16-01-2026, Palamuru University.

:2:

**Item No. 38 – 5**

**Palamuru University** – Works - Construction of **Boys** & **Girls Hostels Buildings at PG Center, Wanaparthy** – Consideration of

**Resolution:**

Resolved to approve for the construction of separate Boys' and Girls' Hostels at the PG Centre, Wanaparthy, by utilizing the savings accrued due to Less Tender Premium (LTP) against the sanctioned project cost of ₹82.52 crore under the PM-USHA (MERU Component) and any expenditure exceeding the said savings shall be met from the Internal Resources of the University. Further, to entrust the execution of the works to M/s Engineering Projects (India) Limited (EPIL), Hyderabad, a Government of India Enterprise / Telangana State Government Engineering Wing (TGEWIDC).

1) Construction of Hostel for Girls with G+2 covering a plinth 21,500 sq.ft. for 200 students — Rs.911.16 lakhs

2) Construction of Hostel for Boys with G+2 covering a plinth 16,500 sq.ft. for 150 students — Rs.672.48 lakhs

# మాదకద్రవ్యాల నిర్మూలన అవగాహన సమావేశాలు

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 11, పినపాక ప్రతినిధి.**




పినపాక నియోజకవర్గం,అశ్వాపురం మండలం లోని మల్లెల మడుగు తుమ్మల చెరువు గొంది గూడెం మరియు అశ్వాపురం లలో 12-03-26 అనగా ఈ రోజు ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పిల్లల భద్రత డ్రగ్స్ కు అడ్డుకట్ట అనే ఉద్దేశంతో ఈగల్ ఫోర్స్ తెలంగాణ వారి సౌజన్యంతో మాదకద్రవ్య నిర్మూలన అవగాహన సమావేశా లు ఏర్పాటు చేయబడుతున్నవి మల్లెలమడుగు ఉదయం 10:00 తుమ్మల చెరువు ఉదయం 12 గంటలు గొందిగూడెం మధ్యాహ్నం రెండు గంటలు అశ్వాపురం సాయంత్రం నాలుగు గంటలు ఇట్టి కార్యక్రమాలలో పలు మండలంలోని అన్ని శాఖల అధికారులు , ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నారు. కావున ఆయా గ్రామాలలో యువత దీనిని వినియోగించుకొని హాజరై విజయవంతం చేయగలరని మనవి .ఇట్లు అశ్వాపురం పోలీస్.

# అగ్ని ప్రమాదాల నివారణ పట్ల అవగాహన పెంచుకోవాలి

**నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం మార్చి 11**

గ్రామాలలో, ఇళ్ళలో ఆకస్మాత్తుగా సంభవించే అగ్ని ప్రమాదాల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బి. మధుసూదన్ రెడ్డి కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో బుధవారం ఫైర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణ చర్యల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు సంభవించడానికి గల కారణాలను క్షుణ్ణంగా వివరించారు. ఆకస్మాత్తుగా ప్రమాదాలు సంభవిస్తే పాటించవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ ఫైటర్ డి. రామ నర్సయ్య, పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, డైరెక్టర్ జెవియన్ఎస్ మణి, ఫైర్ సిబ్బంది మీర్జా షఫీ బేగ్, మహేశ్వరం పాండు, డి.గోపాల్, బి. ఇంద్రయ్య, ఆర్. సురేష్, పాఠశాల ఉపాధ్యాయులు మురళి, రషీద్, మల్లేష్, శ్రీనివాస్, అలీమ్, మహాలక్ష్మి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.




# చోరీ కేసులో నిందితుని రిమాండ్

**(నేషనలిస్ట్ వాయిస్) మార్చి 11, పినపాక ప్రతినిధి.**

అశ్వాపురం మండలం, ఈనెల 10వ తేదీన సీతారాంపురం గ్రామంలో నిమ్మల సత్యనారాయణ ఇంట్లో జరిగిన చోరీ కేసులో నిందితుడు సీతారాంపురం గ్రామానికి చెందిన సప్క పవన్ ను అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అశ్వాపురం సిఐ మాట్లాడుతూ విలువైన వస్తువులు ఇంట్లో ఉంచుకో రాదని లాకర్లో భద్రపరుచుకోవాలని, దొంగలపట్ల అప్రమత్తంగా ఉండి ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే పోలీస్ వారికీ తెలియచేయాలని తెలిపారు.



# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి బజ్జూరి నర్సింహ

**నేషనలిస్ట్ వాయిస్ రామన్నపేట మండలం మార్చి 11**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల "ప్రజాపాలన-పల్లె ప్రగతి" ప్రణాళికలో భాగంగా లక్ష్మాపురం గ్రామంలో పారిశుద్ధ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా స్థానిక 2వ వార్డు సభ్యుడు బజ్జూరి నర్సింహ బుధవారం ఉదయం పారిశుధ్య సిబ్బందితో కలిసి వార్డులోని పలు డ్రైనేజీ కాలువలలో చెత్తను తొలగించి, శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.



# ఖమ్మంలో కాషాయ దళం ఘన విజయం

- ఎట్టకేలకు వెలుగుమట్ల బాధితులకు న్యాయం - కూల్చిన చోటే 311 మంది నిరుపేదలకు ఇళ్ల పట్టాలు.

- బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

**ఖమ్మం, బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 11.**

నిరుపేదల సొంతింటి కలను ఛిద్రం చేస్తూ ప్రభుత్వం చేసిన కూల్చివేతలపై భారతీయ జనతా పార్టీ చేసిన అలుపెరగని పోరాటం ఎట్టకేలకు ఫలించిందని బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు బుధవారం ఒక పత్రికా ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం నగర పరిధిలోని వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇళ్లు కోల్పోయి వీధినపడ్డ బాధితులకు అడుగడుగునా అండగా నిలిచిన కమలనాథులు.. సర్కారు మెడలు వంచి పేదలకు అదే స్థలంలో ఇళ్ల పట్టాలు సాధించిపెట్టారని ఆయన పేర్కొన్నారు. సుమారు పదిహేను రోజుల క్రితం, ఎటువంటి ముందస్తు నోటీసులు కానీ, కనీస సమాచారం కానీ ఇవ్వకుండా అర్ధరాత్రి వేళ భారీ పోలీసు బలగాల మోహరింపు మధ్య పేదల ఇళ్లను ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా కూల్చివేసింది. ఈ అమానుష చర్యతో వందలాది కుటుంబాలు నిరాశ్రయులై రోడ్డున పడ్డాయి. ఈ దారుణ ఘటన గురించి తెలుసుకున్న వెంటనే బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు తోపాటు జిల్లా, మండల, స్థానిక నాయకులతో కలిసి తాను హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నానని కోటేశ్వరరావు గుర్తుచేశారు. బాధితుల ఆర్తనాదాలు విన్న తాము, ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడటమే కాకుండా, నిరాశ్రయులై ఖమ్మంలోని అంబేద్కర్ భవనంలో తలదాచుకుంటున్న బాధితులకు అండగా నిలిచి భోజన సదుపాయాలు కల్పించామని ఆయన తెలిపారు.స్థానిక నాయకత్వం ఈ సమస్యను రాష్ట్ర, జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో విశేష కృషి చేసిందని ఆయన వివరించారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు, సీనియర్ నాయకులు, ఎంపీ ఈటల రాజేందర్ తదితర జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులను వెలుగుమట్లకు తీసుకువచ్చి బాధితుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపాము. అధిష్టానం మద్దతుతో ఈ అన్యాయంపై జాతీయ ఎస్సీ, ఎస్టీ, బీసీ కమిషన్లకు ఫిర్యాదు చేశాము. స్పందించిన జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ స్వయంగా వెలుగుమట్లను సందర్శించి అధికారుల ఏకపక్ష వైఖరిని ఎండగట్టారని ఆయన తెలిపారు. బీజేపీ శ్రేణులు బాధితులతో కలిసి రోజుల తరబడి రోడ్డెక్కి చేసిన ఆందోళనలు, ధర్నాల ముందు ప్రభుత్వం ఎట్టకేలకు దిగివచ్చిందని కోటేశ్వరరావు స్పష్టం చేశారు. వెలుగుమట్ల బాధితులకు ఇళ్లు కూల్చిన చోటే ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ పోరాట ఫలితంగా మొత్తం 311 మంది నిరుపేదలకు 75 గజాల చొప్పున సుమారు 5 ఎకరాల భూమిని కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం బీజేపీ సాధించిన చారిత్రాత్మక విజయం అని ఆయన అభివర్ణించారు.అయితే, తమ పోరాటం ఇక్కడితో ఆగిపోలేదని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. వెలుగుమట్లలో మొత్తం 62 ఎకరాల భూదాన్ భూమి ఉండగా, అందులో ఏకంగా 30 ఎకరాల భూమి అన్యాక్రాంతమైందని, ఆక్రమణదారుల చెరలో ఉన్న ఆ భూమిని కూడా వెలికితీసి పేదలకు దక్కేలా చేసేంత వరకు తమ న్యాయపోరాటం నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. పేదల హక్కుల కోసం బీజేపీ ఎల్లప్పుడూ ముందువరసలో ఉంటుందని ఈ విజయం మరోసారి నిరూపించిందని ఆయన ఉద్ఘాటించారు.

## ప్రభుత్వ వైద్య కళాశాల స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ అనురాగ్ జయంతి

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 11**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం బుధవారం యాదగిరిగుట్టలో నూతనంగా నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల స్థలాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని సందర్శించి,అక్కడ చేపట్టాల్సిన పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు.వైద్య కళాశాల నిర్మాణ పనులు ఎప్పటి నుండి ప్రారంభించారని,ప్రస్తుతం చేపడుతున్న ఏర్పాట్ల పనులను అధికారులు కలెక్టర్‌కు వివరించారు.అనంతరం వైద్య కళాశాల భవనానికి సంబంధించిన నమూనా మ్యాప్‌ను కలెక్టర్ పరిశీలించారు.విద్యార్థులకు, వైద్య సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు.వైద్య కళాశాల నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వైద్య కళాశాల పూర్తయితే జిల్లాలో వైద్య విద్యకు మరింత ప్రోత్సాహం లభించడమే కాకుండా, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ తెలిపారు. పనులు ఎప్పుడూ ప్రారంభించారు.వైద్య కళాశాల బిల్డింగ్ నమూనా మ్యాప్ ను పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారులు,ఇంజినీరింగ్ విభాగం డి.ఈ.తహశీల్దార్ గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.






## రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

యూరియా బుకింగ్ యాప్ ను తక్షణం రద్దు చేయాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా డిమాండ్

**నేషనలిస్ట్ వాయిస్ యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 11**

యాదాద్రి భువనగిరి జిల్లా, పోచంపల్లి మండలం యాసంగికి సంబంధించిన రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్న యూరియా బుకింగ్ యాప్ ను తక్షణమే రద్దు చేయాలని వారు ప్రభుత్వానికి సూచించారు. పోచంపల్లి మండలం పరిధిలోని భీమనపల్లి గ్రామంలో ఇంటింటికీ సిపిఎం కార్యక్రమంలో భాగంగా సిపిఎం నాయకత్వం కలిసి ఇంటింటికి తిరుగి సమస్యలను తెలుసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు రైతులకు పెట్టుబడి సహాయం కింద ప్రతి ఎకరాకు సంవత్సరానికి 15 వేల రూపాయలు ఇస్తానని చెప్పి ఐదు పంటలకు గాను రెండు పంటలకు మాత్రమే రైతుల ఖాతాలో డబ్బులు జమ చేసి మిగతా మూడు పంటలకు డబ్బులు వేయకుండా రైతులను మోసం చేస్తున్నారని తెలిపారు. యాసంగి సీజన్ పూర్తయి మరికొద్ది రోజుల్లో కోతలు కూడా రాబోతున్నాయని కానీ ప్రభుత్వము నేటికీ రైతు భరోసా నిధులు విడుదల చేయలేదని అన్నారు. ప్రభుత్వ పంట సహాయం అందగా పెట్టుబడి కోసము అనేకమంది రైతులు ప్రయివేటు వడ్డీ వ్యాపారుల నుండి అప్పులు తెచ్చుకొని నష్టపోతున్నారని ఆవేదన వెలిబుచ్చారు.మరో మారు రైతాంగం కాంగ్రెస్ ప్రభుత్వ విధానాల వల్ల చీకటి రోజులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తపరిచారు.ఇప్పటికైనా ప్రభుత్వం తమ హామీ ప్రకారం తక్షణమే రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాలో జమ చేయాలని కోరారు. మరోపక్క యూరియా బ్లాక్ మార్కెట్ కు తరలిపోకుండా అరికడతామని చెప్పి యూరియా బుకింగ్ యాప్ ను తేవడం వల్ల రైతాంగం నానా కష్టాలు పడుతున్నారని అన్నారు.ఈ కొత్తగా ప్రవేశపెట్టిన యూరియా యాప్ సాంకేతిక సమస్యలు, స్మార్ట్ ఫోన్ల కొరత,నెలరోజుల నిబంధన వల్ల రైతులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. యాప్ లో ఓటిపి రాకపోవడం,స్టాక్ ఉన్న చూపించకపోవడం, ఒకసారి బుక్ చేసుకుంటే మళ్ళీ నెల రోజుల వరకు అవకాశం లేకపోవడం,బుకింగ్ ఐదు నిమిషాలలో అయిపోవడం వల్ల రైతులు పంటలకు సకాలంలో యూరియా అందించ లేక చేలన్నీ ఎర్రగా మారి దిగుబడి తగ్గే ప్రమాదం ఉందని అన్నారు.మరో పక్క రాష్ట్రంలో రైతాంగంలో చాలా మంది నిరక్షరాస్యులు గా ఉండడం, చిన్న సన్న కారు రైతుల దగ్గర స్మార్ట్ ఫోన్లు లేకపోవడం స్మార్ట్ ఫోన్లు లేకపోవడం,కౌలు రైతులు కూడా భూ యజమాని ఓటీపీని చెప్పడం పోవడం వల్ల నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం బుకింగ్ యాప్ ను రద్దుచేసి పాత పద్దతుల్లో యూరియాను రైతులకు అందించాలని నర్సింహ సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి,మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు,మండల కమిటీ సభ్యులు కలుకూరి బిక్షపతి,మాజీ ఎంపీటీసీ బూరుగు బిక్షపతి, నాయకులు ఉప్పునూతల యాదగిరి,చెరుకు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## చిన్న గొల్లపల్లి రోడ్లు మరమ్మతు చేయించిన ప్రశాంత్ రెడ్డి

**శంషాబాద్. మార్చి 11. నేషనలిస్ట్ వాయిస్.**



రోడ్డులో పెద్ద పెద్ద గుంటలు పడి వాహనాలు తిరగడానికి ఇబ్బందికరంగా మారిన గుంతలను స్థానిక కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొడిగంటి ప్రశాంత్ రెడ్డి పూడ్చి వేయించారు. గొల్లపల్లి గ్రామంలో రోడ్లపై పెద్ద పెద్ద గుంటలు ఏర్పడడంతో స్థానిక ప్రజలతో పాటు ఆ రోడ్డుపై ప్రయాణించే వేలాది వాహన చోదకులకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి ఉండడంతో ఈ రోడ్లపై నడవాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. దీనిని గమనించిన ప్రశాంత్ రెడ్డి తన సొంత డబ్బులతో ఆర్సీఎం మిషన్ ద్వారా గుంతలలో కంకర. ఇసుక. సిమెంట్ మిక్సింగ్ చేసి పూడ్చివేశారు. దీనితో రేపటి నుండి వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా ఉంటుందని ప్రశాంత్ రెడ్డి తెలిపారు . గ్రామం పై ప్రేమతో చొరవ తీసుకొని రోడ్డుపై ఉన్న గుంతలను మూసివేసిన అందరికీ ఉపయోగపడే విధంగా చేసిన ప్రశాంత్ రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఎన్సీపీ పార్టీ బలోపేతానికి యువత ముందుకు రావాలి మద్దిశెట్టి సామేలు పిలుపు

**ఖమ్మం బ్యూరో నేషనలిస్ట్ వాయిస్మార్చి 11**

ఆంధ్రప్రదేశ్, ఒడిశాలో కూడా ఎన్సీపీ విస్తరణకు కార్యాచరణ సరోజనపురం సదస్సులో నిర్ణయం.ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి ఎన్వైసీ జాతీయ అధ్యక్షులు ధీరజ్ శర్మ సూచనల మేరకు తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సరోజనపురం గ్రామంలో తెలంగాణ స్టేట్ ఎన్వైసీ అధ్యక్షులు మద్దిశెట్టి సామేలు అధ్యక్షతన భారీ కార్యకర్తల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సదస్సుకు సుమారు 700 మంది జిల్లా అధ్యక్షులు, అసెంబ్లీ ఇన్‌చార్జులు, మండల అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే వరంగల్, మహబూబాబాద్, ములుగు, జనగామ, భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాల నుండి వేల సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా మద్దిశెట్టి సామేలు మాట్లాడుతూ, రానున్న కాలంలో ఆంధ్రప్రదేశ్ మరియు ఒడిశా రాష్ట్రాల్లో కూడా ధీరజ్ శర్మ ఆదేశాల మేరకు, ఎన్సీపీ పార్టీ జాతీయ అధ్యక్షులు మరియు మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సునేత్ర పవార్ ఆశీస్సులతో పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలో ఎన్సీపీ పార్టీ జెండా ఎగరవేయాలని, యువత క్రమశిక్షణతో ముందుకు సాగి దేశ భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని, గ్రామాల్లో అభివృద్ధి మరియు మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో రాజులపాటి ఐలయ్య, పొనక రామదాసు, ఉకే ఎంకన్న, పుట్టబంతి హరిబాబు, పలగాని శ్రీనివాస్ గౌడ్, సూరే సీతారాములు, కిన్నెర రామకృష్ణ, మహిళా విభాగం నుంచి ఈసం నాగలక్ష్మి, కొడెం సీతాకుమారి, బానోతు జ్యోతి, ధనసరి సారమ్మ, ఓరుగంటి రమేష్, ఈదుల రవి, బానోత్ శ్రీను నాయక్, మచ్చ గిరి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తేనేటి ఇమ్మానియేలు మరియు బానోతు గాంధీ ఈ సదస్సులో పాల్గొన్నారు.మద్దిశెట్టి సామేలునేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ కూటమి ఎన్ వై సి



# మహిళా చైతన్యమే సామాజిక మార్పుకు నాంది

హక్కుల పరిరక్షణ కోసం మహిళలు ఐక్యంగా పోరాడాలి

అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు కల్పించాలి.

ఆర్థిక స్వావలంబనతోనే సాధికారత

ఏఐటియూసి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేషనలిస్ట్ వాయిస్ ప్రతినిధి 11.**

కొత్తగూడెం మహిళా చైతన్యమే సామాజిక మార్పుకు నాంది పులుకుతుందని, మహిళల కోసం రూపొందించిన రక్షణ చట్టాలు, హక్కులు పరిరక్షించబడాలంటే ఐక్య పోరాటాలు చేయాలని ఏఐటియూసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్క్స్ యూనియన్ (గుర్తింపు సంఘం) కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏఐటియూసి మహిళా విభాగం ఆధ్వర్యంలో సింగరేణిప్రధాన కార్యాలయం, మెయిన్ హాస్పటల్లో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న ఐటి జిడిఎం రాజ్యలక్ష్మి, వద్మ, డా.రాజీవ్ తేజ్, స్టాఫ్ నర్సు విజయలక్ష్మీలను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధికారి రాజ్యలక్ష్మి, డా. రాజీవ్ తేజ్ మాట్లాడుతూ మహిళలు మానసికంగా, శారీరకంగా ధృడంగా ఉండాలన్నారు. మహిళా ఉద్యోగులు ఎందులోనూ తక్కువ కాదనే విధంగా ఉండాలని, అత్యంత సమర్ధవంతంగా చాకచక్యంగా విధులు నిర్వహించాలన్నారు. ఇటు ఉద్యోగా బాధ్యతలు, ఇంటి బాధ్యతలను శక్తి వంచనే లేకుండా సమర్ధవంతంగా ముందుకు తీసుకెళుతున్న మహిళలు నిజంగా బలవంతులని చెప్పారు. అదే విధంగా పివికే 5 ఇంక్లైన్, అండర్ గ్రౌండ్ మైన్లో 10 మంది మహిళా



అధికారులు సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇకముందు కూడా సింగరేణిలో మహిళా సాదికారత వాతావరణం ఉంటుందని, సంస్థ ఉన్నతిలో మహిళా పాత్ర ఉన్నతమైనదిగా ఉండేలా నడుచుకోవాలని హితవు పలికారు. సింగరేణి యాజమాన్యం మహిళా సౌకర్యాల కోసం క్రేచ్ రూమ్ ఏర్పాటు చేయాలని, ప్రత్యేక డైనింగ్ హాల్ ఏర్పాటు చేయాలని, ఉద్యోగులకు ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఏఐటియూసి నాయకులు వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉషా, సౌమ్య, రజిత, శారద, రామా, పూజితతో పాటు పలువురు మహిళా ఉద్యోగులు పాల్గొనగా, ఉపాధ్యక్షులు క్రిస్టోఫర్, సహాయ కార్యదర్శి రాము, అర్గనైజింగ్ కార్యదర్శులు వినిత్, రవీందర్, నాగయ్య, శ్యాం రంజిత్, రామకృష్ణ, అనంతలక్ష్మీ, సరిత, డా.వినూత్న, డా. సువర్ణ రేఖ, కృష్ణవేణి, పుష్ప, మౌనిక, వరుణ్యా, మమతా, కళ్యాణి, నాగమణి, నాగగీత తదితరులు పాల్గొన్నారు.




# ది ప్యారడైజ్‌లో ఆయా షేర్ సాంగ్ పాపులర్ మూవీలో నాని నేపథ్యంపై కాసర్ల ఫీలర్

నాని హీరోగా శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ప్రస్తుతానికి 'ది పారడైజ్' అనే సినిమా రూపొందుతోంది. ఈ సినిమాను ఒక పూర్తిస్థాయి రా అండ్ రస్టిక్ సినిమాగా రూపొందిస్తున్నారు మేకర్స్. నాని కెరీర్‌లోనే మొట్టమొదటిసారిగా, ఎప్పుడూ ఊహించని విధంగా ఈ సినిమాలో ఒక రా అండ్ రస్టిక్ పాత్రలో కనిపిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన ప్రతి ప్రమోషనల్ కంటెంట్ బాగా వర్కవుట్ అయింది, ప్రేక్షకులలో అంచనాలు రేకెత్తించింది. ఇక తాజాగా రిలీజ్ అయిన 'ఆయా షేర్' సాంగ్ బాగా ప్రేక్షకులలోకి వెళ్ళింది. ముఖ్యంగా సాంగ్ భిన్నంగా ఉండడంతో, ఈ సాంగ్ వినేందుకు శ్రోతలు సైతం ఆసక్తి కనబరుస్తున్నారు. ఈ సాంగ్ రాసిన లిరిక్ రైటర్ కాసర్ల శ్యామ్ మీడియాతో ఈ సాంగ్ విశేషాలు పంచుకున్నారు. అయితే ఈ విశేషాలు పంచుకుంటున్న క్రమంలో ఆయన ఈ సినిమాలో నాని నేపథ్యం గురించి చెప్పుకొచ్చారు. నిజానికి ఈ సినిమాలో నాని ఒక వేశ్యా వాటికలో ఉంటాడని ముందు నుంచి ప్రచారం జరుగుతూ వస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు నాని తెగ పేరును పొరపాటున కాసర్ల శ్యామ్ సంబోధించారు. ఈ తెగ 'సవారి తెగ' అని కాసర్ల శ్యామ్ చెప్పుకొచ్చారు. ఈ సాంగ్ చేయడం తనకు చాలా అదృష్టమని, 'దసరా' తర్వాత తనకు ఈ సినిమా కూడా అంత పేరు తెచ్చే సినిమా అవుతుందని ఈ సందర్భంగా ఆయన చెప్పుకొచ్చారు.

## ప్రభాస్‌తో ఎకో డైరెక్టర్ ఫోటో కొత్త మూవీ చర్చలంటూ హల్‌చల్

ప్రస్తుతం సోషల్ మీడియాలో రెబల్ స్టార్ ప్రభాస్ మరియు మలయాళ సెన్సేషనల్ డైరెక్టర్ దిన్‌జిత్ అయ్యతాన్ కలిసి ఉన్న ఒక ఫోటో తెగ వైరల్ అవుతోంది. ఈ ఫోటో వీరిద్దరి కాంబినేషన్‌లో ఒక భారీ ప్రాజెక్ట్ పట్టాలెక్కబోతుందనే వార్తలకు బలం చేకురుస్తుంది. ఇటీవల 'కిష్కింధ కాండం' మరియు 'ఏకో' వంటి విభిన్నమైన సైకలాజికల్ థ్రిల్లర్ చిత్రాలతో బాక్సాఫీస్ వద్ద సంచలనం సృష్టించిన దిన్‌జిత్, స్వయంగా ప్రభాస్‌ను కలిసిన విషయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ప్రభాస్ ఆతిథ్యాన్ని, ముఖ్యంగా ఆయన వడ్డించిన రుచికరమైన 'ప్రాన్స్ బిర్యానీ'ని ప్రశంసిస్తూ దిన్‌జిత్ పెట్టిన ఇన్స్టాగ్రామ్ పోస్ట్ ఇప్పుడు సినీ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. ముఖ్యంగా ఈ సమావేశం వెనుక హోంబలే ఫిల్మ్స్ అధినేత విజయ్ కిరగందూర్ ఉండటం గమనార్హం. గతంలోనే హోంబలే సంస్థ ప్రభాస్‌తో మూడు సినిమాల భారీ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇందులో 'సలార్ 2' కాకుండా, మిగిలిన రెండు చిత్రాల్లో ఒకటి దిన్‌జిత్ దర్శకత్వంలో ఉండే అవకాశం ఉందని ఫిల్మ్ నగర్ టాక్ నడుస్తుంది. విలక్షణమైన థ్రిల్లర్లను తెరకెక్కించడంలో దిన్‌జిత్ సిద్ధహస్తుడు కావడంతో, ప్రభాస్ ఇమేజ్‌కు తగ్గట్టుగా ఒక సరికొత్త తరహా కథను ఆయన సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అయితే, ప్రస్తుతం ప్రభాస్ 'ఫౌజీ', 'స్పిరిట్' మరియు 'కల్కి 2' వంటి భారీ ప్రాజెక్టులతో ఎంతో బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో ఈ క్రేజీ కాంబో ఎప్పుడు సెట్స్ పైకి వెళ్తుందనే దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. అధికారిక ప్రకటన రానప్పటికీ, ఈ ఇద్దరి కలయికతో ఒక డిఫరెంట్ సినిమాను చూడవచ్చని అభిమానులు ఆశిస్తున్నారు.



## పొరపాటు కామెంట్స్ మహేశ్ అభిమానులకు హరీష్ క్షమాపణలు

సూపర్ స్టార్ మహేష్ బాబు అభిమానులకు దర్శకుడు హరీష్ శంకర్ క్షమాపణలు చెప్పాడు. 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్ర ప్రమోషన్స్ సమయంలో జరిగిన ఒక చిన్న పొరపాటు ఈ వివాదానికి దారితీసిన విషయం తెలిసిందే. పవన్ కళ్యాణ్ అభిమాని ఒకరు ఎక్స్ వేదికగా ఈ సినిమా మహేష్ బాబు రికార్డులను బద్దలు కొట్టాలనే అర్థం వచ్చేలా ఒక పోస్ట్ చేశారు. దీనికి హరీష్ శంకర్ రిప్లై ఇవ్వడంతో మహేష్ బాబు అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆయన్ని ట్రోల్ చేయడం ప్రారంభించారు. ఈ వివాదం ముదరడంతో హరీష్ శంకర్ వెంటనే స్పందిస్తూ వివరణ ఇచ్చారు. షూటింగ్ పనుల్లో మరియు సెన్సార్ కార్యక్రమాల్లో బిజీగా ఉండటం వల్ల ఆ ట్వీట్‌ను పూర్తిగా చదవకుండానే, కేవలం అభిమాని ఉత్సాహాన్ని చూసి పొరపాటున స్పందించానని ఆయన పేర్కొన్నారు. తనకు మహేష్ బాబు అంటే ఎంతో గౌరవమని, గతంలో ఆయన నటించిన 'పోకిరి' సినిమా గురించి కూడా తాను ఎంతో పాజిటివ్‌గా మాట్లాడానని గుర్తుచేశారు. అంతేకాకుండా, రాజమౌళి– మహేష్ బాబు కాంబినేషన్‌లో రాబోతున్న సినిమా పెద్ద రికార్డులు సృష్టించాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. తన రిప్లై వల్ల ఎవరి మనోభావాలైనా దెబ్బతిని ఉంటే బేషరతుగా క్షమాపణలు కోరుతున్నానని హరీష్ శంకర్ ప్రకటించారు. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న సమయంలో తాను కావాలని ఇలాంటి వివాదాలు చేసే వ్యక్తిని కాదని ఆయన స్పష్టం చేశారు.

## జునైద్ ఖాన్‌తో సాయిపల్లవి జోడీ ఏక్ దిన్ ట్రైలర్ విడుదల

బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ తనయుడు జునైద్ ఖాన్ మరియు సౌత్ సెన్సేషన్ సాయి పల్లవి జంటగా నటించిన క్రేజీ చిత్రం 'ఏక్ దిన్'. ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందంవిడుదల చేసింది. ఈ సినిమాకు సునీల్ పాండే దర్శకత్వం వహిస్తుండగా ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది. హీరోయిన్ కేవలం ఒకే ఒక రోజు హీరోతో ప్రేమలో గడపాలనే ఆసక్తికరమైన కథాంశంతో ఈ సినిమా రాబోతుండగా.. ఈ చిత్రం ద్వారా సాయి పల్లవి హిందీ తెరకు పరిచయం కాబోతోంది. రామ్ సంపత్ సంగీతం, అరిజిత్ సింగ్ గాత్రం ఈ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం మే 1, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతోంది.






## సుడిగాలి సుధీర్ ..మూవీ గోట్

ప్రముఖ హాస్య కథానాయకుడు సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం గోట్. గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్స్ అనేది ఉపశీర్షిక. దివ్యభారతి హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి వేదవ్యాస్ దర్శకుడు. మహాతేజ క్రియేషన్స్ అండ్ జైష్ణవ్ ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి చంద్రశేఖర్ రెడ్డి మొగుళ్ళ నిర్మాత. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం తాజాగా విడుదల తేదీని ప్రకటించింది. ఈ సినిమాను మార్చి 26న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయబోతున్నట్లు తెలిపింది. త్వరలోనే ఈ చిత్రం నుంచి ట్రైలర్‌ను కూడా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమా గురించి నిర్మాత మాట్లాడుతూ.. ప్రస్తుతం గోట్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఖర్చు విషయంలో ఎక్కడా రాజీపడకుండా చాలా రిచ్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కించాం. టెక్నికల్‌గా కూడా చిత్రం ఉన్నతస్థాయిలో వుంటుంది. సుడిగాలి సుధీర్ కెరీర్‌లో ఈ చిత్రం మైల్‌స్టోన్‌గా నిలువబోతుంది. సినిమా ఆద్యంతం ప్రతి ఫ్రేమ్ ఎంతో అద్భుతంగా ఉంటుంది. పూర్తి కమర్షియల్ అంశాలతో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో నేటి యువతను ఆలోచింపజేసే ఓ మంచి విషయం కూడా దాగి ఉంటుందని. తప్పకుండా ఈ చిత్రం అందర్నీ అలరిస్తుందనే నమ్మకం ఉందని నిర్మాత అన్నారు. సుడిగాలి సుధీర్, దివ్యభారతి, సర్వధమన్ బెనర్జీ, నితిన్ ప్రసన్న, బ్రహ్మాజీ, పృథ్వీ, ఆడుకాలం నరేష్, రాజేంద్రన్, ఆనంద్ రామరాజ్, చమ్మక్ చంద్ర, పమ్మీ సాయి, నవీన్ నేని, తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: లియోన్ జేమ్స్, నేపథ్య సంగీతం: మణిశర్మ, డీఓపీ: రసూల్ ఎల్లోర్, ఆడిషనల్ డీఓపీ: సన్నీ కూరపాటి, ఎడిటర్: విజయ్ ముక్తవరపు, ప్రొడక్షన్ డిజైనర్ : రాజీవ్ నాయర్, , కో ప్రొడ్యూసర్: సమైరా రెడ్డి.ఎన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్: ప్రసూన మండవ, దర్శకత్వం: వేదవ్యాస్, నిర్మాత: చంద్రశేఖర్ మొగుళ్ళ






## త్రిష, విజయ్‌లది వ్యక్తిగత వ్యవహారం నటి ఖుష్బూ కామెంట్

తమిళ స్టార్ నటుడు, తమిళ వెట్రీ కళగం అధినేత విజయ్ మరియు హీరోయిన్ త్రిషల వ్యక్తిగత జీవితంపై నటి, రాజకీయ నాయకురాలు ఖుష్బూ సుందర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఇటీవల చెన్నైలో జరిగిన ఒక వివాహ రిసెప్షన్‌కు విజయ్ త్రిష కలిసి ఒకే కారులో రావడం సోషల్ మీడియాలో పెద్ద దుమారం రేపిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా విజయ్ భార్య సంగీత విడాకుల కోసం కోర్టును ఆశ్రయించారనే వార్తల మధ్య వీరిద్దరూ కలిసి కనిపించడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ వివాదంపై ఖుష్బూ స్పందిస్తూ.. ఇది పూర్తిగా వారి వ్యక్తిగత విషయమని, దానిని భూతద్దంలో చూడాల్సిన అవసరం లేదని పేర్కొంది. విజయ్, త్రిషల వ్యవహారంతో సామాన్య ప్రజలకు ఏం సంబంధం ఉంటుందో తనకు అర్థం కావడం లేదని.. అది వారి పర్సనల్ లైఫ్ అని, దానిని గౌరవించాలని సూచించింది. విజయ్ ప్రస్తుతం రాజకీయాల్లో చురుగ్గా ఉన్న నేపథ్యంలో ఈ వివాదం ఆయన ఇమేజ్‌పై ప్రభావం చూపుతుందా? అని అడగ్గా.. ప్రజలు చాలా తెలివైన వారు. ఎవరికి ఓటు వేయాలో వారికి తెలుసు. వ్యక్తిగత జీవితాన్ని రాజకీయాలతో ముడిపెట్టడం సరికాదు అని తెలిపింది. నటులైనా, రాజకీయ నాయకులైనా వారు కూడా మనలాగే సాధారణ మనుషులని, వారి ప్రైవసీని దెబ్బతీయడం సరికాదని ఈ సందర్భంగా ఖుష్బూ చెప్పుకోచ్చింది.

PRINTED AND PUBLISHED by VASISTA PRINTERS 18-97, 306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, SAROORNAGAR, RANGAREDDY, TELANGANA - 500060, RNI No :TGTEL/25/A4284 EDITOR KOMMU SRINIVAS, Contact - 9666023180 & 8096660656